**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:285 | ఆదివారం మే 17, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు.. విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యులపై భారం: సీఎం రేవంత్‌రెడ్డి
- డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం
- మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై రేవంత్ తీవ్ర విమర్శలు
- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి ధరల పెంపు: రేవంత్
- ఎన్నికల ముందు మాట తప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపణ
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విశ్వాస ఘాతుకమని మండిపాటు
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రానికి డిమాండ్
- ధరల పెంపుతో అన్ని రంగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న ఆందోళన



వివరాలు 2 లో..



## వాటిని వక్రీకరించారు - 'పరాన్నజీవి' వ్యాఖ్యలపై CJI క్లారిటీ

ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో ఈ వృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశిస్తూనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని అన్నారు. మీడియాలోని ఓ వర్గం వాటిని వక్రీకరించిందన్నారు. భారతీయ యువత పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొంటూ సీజేఐ ఓ ప్రకటన విడుదల చేశారు.

"నిన్న ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఓ వర్గం వక్రీకరించిన తీరును చదివి ఎంతో బాధపడ్డా. నకిలీ, బోగస్ డిగ్రీలతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారిని ఉద్దేశిస్తూ ఆ విమర్శలు చేశాను. ఇలాంటి వ్యక్తులే.. మీడియా, సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లో చొరబడ్డారు. అందుకే వారిని పరాన్నజీవులుగా చెప్పాను. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమైనది. దేశ యువతను చూసి ఎంతో గర్వపడుతున్నా. నాపట్ల వారికి గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నేనూ వారిని అభివృద్ధి చెందిన భారత్‌కు మూలస్తంభాలుగానే చూస్తాను" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

**ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి**
**స్వాచ్ఛాంద్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**




మిగతాది 2లో

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల



మిగతాది 2లో

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురి మృతి




సర్పవరం జంక్షన్: కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలు కొవ్వూరు బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పేజీ 2లో ▶

## బుల్లెట్ బండిపై చంద్రబాబు..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

## SRH vs RCB మ్యాచ్.. సజ్జనార్ హెచ్చరిక



మిగతాది 2లో



## భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

హైదరాబాద్: చట్టంపై గౌరవంతో తన కుమారుడు భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌ను లాయర్ల ద్వారా పోలీసులకు అప్పగించామని తెలిపారు. మరోవైపు, అతడు దేశం దాటి వెళ్లిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు.. ఐదు బృందాలతో గాలిస్తున్న నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. "చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే.. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే. తాను ఏ తప్పూ చేయలేదని మా అబ్బాయి పదే పదే చెబుతున్నాడు. పేజీ 2లో ▶




## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

**నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి**
**మంత్రి సీతక్క సూచన**

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు.

పేజీ 2లో ▶

## భానుడి భగభగ.. ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత



మిగతాది 2లో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి

### ---కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,30వ వార్డు కౌన్సిలర్ ఎం అహ్మద్



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి పట్టణానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది.అందులో 1).మటూరి శివ చందు రూ.20,000/-,(2) సల్మాబేగం 16,500/-,(3) భాను బేగం రూ.30,000/- వేల చెక్కు అందించడం జరిగింది..ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేద ప్రజల కొరకు శ్రామిస్తున్నారని అన్నారు.వారి సహకారంతో అందిస్తున్న ఇట్టి చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే పేద ప్రజల దగ్గరికి చెర వేస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రజలు అనిల్ కుమార్ రెడ్డి వెంట ఉండాలని వారు కోరారు.

## ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం కండి

### --సన్న రకం ధాన్యం సాగు చేస్తే బోనస్
### -- ధాన్యం నిల్వ చేసేగోదాముల పరిశీలన
### -- జిల్లా కలెక్టర్ హైమావతి పిలుపు



**జన సముద్రం న్యూస్ కోహెడ మే 16: (కోహెడ ప్రసాదరావు)**
వచ్చే ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి పిలుపునిచ్చారు.
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో శనివారం రోజున వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనికి చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో 5000 మెట్రిక్ టన్నుల గోదాం లో 2 గోదాములో హుస్నాబాద్, అక్కన్న పేట మండలాలకు సంబంధించిన వారి ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నామని తెలిపారు.ఒక గోదాములో దాదాపు పూర్తిగా నిండిందని ఇంకో గోదాం లో ఉన్న గన్ని బ్యాగులను వేరొక గోదాములకి తరలించి ఇందులో కూడా ధాన్యాన్ని దిగుమతి చెయ్యాలని తెలిపారు.
అకాల వర్షాల వలన రైతులు నష్టపోకుండా ఈ మార్కెట్ కమిటీ గోదాములో ప్రస్తుతానికి ధాన్యం దిగుమతి చేస్తున్నామని తెలిపారు.ఈ ఏఎంసి లలో హమాలీ ఇందులో మాత్రమే పని చెయ్యాలని బయటికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి నీ ఆదేశించారు.ఏ ఎం సి లో రైతులతో మాట్లాడుతూ,వచ్చే ఖరీఫ్ లో సన్న వడ్లను పండించాలని, సన్న వడ్లకు బోనస్ తో పాటు మన జిల్లాలో పండించిన బియ్యం జిల్లాలోని ప్రజలకు సరిపోతుందని సూచించారు. రేషన్ షాప్ లలో సన్న బియ్యం సరిపోక వేరే జిల్లాల నుండి దిగుమతి చేసుకున్నట్లు అందుకే రైతులు సన్న వరి పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## నా మాటలు పూర్తిగా వినకుండా వక్రీకరించారు: ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల



మచిలీపట్నం : ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నామని వస్తున్న వార్తలు అవాస్తమని ఏపీ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నారని వస్తున్న వార్తలపై ఆయన మచిలీపట్నంలో శనివారం వివరణ ఇచ్చారు. 'నా మాటలను పూర్తిగా వినకుండా కొందరు వక్రీకరిస్తున్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్తు బస్సుల ప్రైవేటీకరణ జరిగింది. విద్యుత్తు బస్సుల నిర్వహణ కోసం ప్రైవేటు సంస్థలకు టెండర్లు పిలిచారు. ప్రైవేటు సంస్థలే పెట్టుబడి.. నిర్వహణ, డ్రైవర్లను పెట్టుకుంటాయి. కండక్టర్లను ఆర్టీసీ ఇస్తుందని విధివిధానాల్లో పేర్కొన్నారు. ఆ బస్సులకు కావాల్సిన ఛార్జింగ్, సబ్ స్టేషన్లకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం.. విలేకర్లు విద్యుత్తు బస్సులను పూర్తిగా ఆర్టీసీనే నిర్వహించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నట్లు ప్రస్తావించారు. ఆ మాటలకు నేను చెప్పిన సమాధానాలను పూర్తిగా వినకుండా ఆర్టీసీనే ప్రైవేటీకరణ చేస్తున్నారని వక్రీకరించడం సరికాదు' అని కొనకళ్ల తెలిపారు.

## భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి
వాస్తవానికి ఫిర్యాదు రాగానే పీఎస్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసుల ముందు ఉంచాడు. ఆధారాలను చూసి కేసు కొట్టేస్తారని, బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. ఇవాళే బెయిల్ వస్తుందని లాయర్లు చెబుతున్నారు. ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో మా అబ్బాయిని లాయర్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. న్యాయ వ్యవస్థపై నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. వాస్తవానికి కోర్టు ఉత్తర్వులు సోమవారం వెలువడే అవకాశం ఉంది. న్యాయ వ్యవస్థపై నమ్మకంతో ఇంకా ఆలస్యం కావొద్దనే ఉద్దేశంతో విచారణకు పంపించాను" అని సంజయ్ పేర్కొన్నారు.
భగీరథ్‌ని అరెస్టు చేశాం..: సీపీ రమేశ్ రెడ్డి
మరోవైపు, పోక్సో కేసులో బండి భగీరథ్‌ను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ సీపీ రమేశ్‌రెడ్డి వెల్లడించారు. 'నార్సింగిలో పోలీసు అకాడమీ వద్ద పట్టుకున్నాం. పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించాం' అని తెలిపారు.
ఇదిలా ఉండగా.. భగీరథ్‌ని అరెస్టు చేశారంటూ వస్తున్న వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భగీరథ్ అరెస్టు కాలేదు.. పోలీస్ విచారణ కోసం హాజరయ్యాడు. ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు" అని పేర్కొంటూ ఓ ఫొటోను షేర్ చేయడం గమనార్హం.
ఈ నెల 8న భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. సీఎం ఆదేశాలతో ఈ కేసుపై డీజీపీ సీవీ ఆనంద్ సిట్ ఏర్పాటు చేశారు. ఈ కేసును కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోక్సో సెక్షన్లు మార్చారు. భగీరథ్‌పై ఈ ఉదయం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి
32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## SRH vs RCB మ్యాచ్.. సజ్జనార్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు. "సోషల్ మీడియా వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్ట్' యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్లపై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి" అని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## భానుడి భగభగ.. ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురి మృతి

మొదటిపేజీ తరువాయి
క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మృతులను చీడిగ గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యవతి (60), పాలిక కృష్ణవేణి (35), చిట్టెమ్మ (45), చెల్లూరి అన్నవరం (45)గా గుర్తించారు. మట్టపర్తి అరుణ కుమారి, పాలిక నాగమణి తీవ్రంగా గాయపడ్డారు.




**పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి**
కాకినాడ జిల్లా రోడ్డు ప్రమాదంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మహిళా ఉపాధి కూలీలు బాధాకరమన్నారు. పని ప్రదేశంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం వెంటనే అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పని ప్రదేశంలో వేగ నియంత్రణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు.. విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. గత పదేళ్ళుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు.
ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని చెప్పుకొంటున్న మోదీ ప్రభుత్వం.. ధరల పెంపును ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ధరలు పెంచబోమని ఎన్నికలకు ముందు పదేపదే చెప్పి.. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే.. బాదుడు మొదలు పెట్టిందని ధ్వజమెత్తారు. ఇది విశ్వాస ఘాతుకమేనన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

మొదటిపేజీ తరువాయి
ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ?రాష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్టికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి
ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.

## ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ లక్ష్యం: సుదర్శన్‌రెడ్డి



హైదరాబాద్: వచ్చే నెల 15 నుంచి తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలవుతుందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు."బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయి. ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలి. ఇంకో ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చు. ఆన్‌లైన్‌లో జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉంది. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరించి.. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. ఓటరు జాబితా ముసాయిదాను రాజకీయ పార్టీలకు ఇస్తాం. వెబ్‌సైట్‌లోనూ పెడతాం. జులై 31న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. దీనిపై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపొచ్చు. అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబరు 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగింది. దాదాపు 25 ఏళ్లకు మళ్లీ ఈ ప్రక్రియ జరగనుంది. ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం"అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

# డెంగీ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**మహాబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే.16**

మహాబూబాబాద్, జిల్లా లో జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్తలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ఇది మానవ ప్రేరేపిత వ్యాధి అని దోమల వృద్ధికి అనుకూల మైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తున్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు,



ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

డెంగీ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని, డెంగీ వ్యాధి సోకిన 60శాతం వ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ డెంగీ నివారణ, నియంత్రణలో ప్రజలకు భాగ స్వామ్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని, ఈ క్రమంలోనే ఏటా మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సంవత్సరశీ నినాధం.యునైట్ ఆక్ట్ ఎలిమినేట్. గా నిర్ణయించిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డిపిఎంఓ వాల్య, ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్తశీ, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఎంపిహెచ్ఈఓ తోట శ్రీనివాస్, హెల్త్ సుపెర్వైజర్ ఫహీముద్దీన్, కౌన్సిలర్ రమేశ్ మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లు , హెల్త్ అసిస్టెంట్ లు ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో చేయూతగా నిలిచిన సమ్మిగౌడ్ ఫౌండేషన్..





**●నాగేంద్ర చారి కుటుంబానికి 75 కిలోల బియ్యం పంపిణీ..**

**●అందుబాటులో లేకపోయినా అండగా నిలిచిన సేవాభావం..**

**●ఉప్పరపల్లి గ్రామంలో మానవత్వాన్ని చాటిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 16**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలుసుకొని పరమార్శించిన సమ్మిగౌడ్ కి ఆ మరుసటి రోజు ధనమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితి త స్థానిక వార్డు సభ్యులు పద్మవెంకన్న, తండ సంపత్ లు మరియు ఫౌండేషన్ సభ్యులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ కి విషయం తెలియజేయజేసి కొంత సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ 75 కిలోల బియ్యాన్ని వారి ఫౌండేషన్ అనుచరులతో స్థానిక గ్రామ వార్డు సభ్యులు, పెద్దల ద్వారా పంపిణీ చేశారు..

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ… "సమస్యల సమయంలో తోడు నిలిచే వారే నిజమైన మనుషులు" అని సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. కుటుంబానికి సమ్మిగౌడ్ ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

నాగేంద్ర చారి తో పాటు ఆమె కుమారులు రాజు చారి, పరిపూర్ణ చారి, శరత్ చారిలకు ఫౌండేషన్ సభ్యులు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

ఈ కార్యక్రమం లో 8వ వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న గౌడ్,9వ వార్డ్ సభ్యులు తండా సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,అడప రమేష్, నాలాగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్,తండ రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యకు దేవుడే దిక్కు

**ఘట్‌కేసర్-కొండాపూర్ బ్రిడ్జి త్వరగా పూర్తికావాలని కీసరగుట్టలో ప్రత్యేక పూజలు**

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

ఘట్‌కేసర్ -- కొండాపూర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమై 18 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది.ప్రభుత్వాలు మారినా,అధికారులు మారినా పనులు మాత్రం పూర్తి కాకపోవడంతో ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.ఘట్‌కేసర్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,కీసర బిజెపి అధ్యక్షులు కోలా బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ -- కొండాపూర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తికావాలని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీటీసీ వెంకట్




రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం,పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ…ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని,అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడ శ్రీనివాసరావు,మెట్టు కృష్ణ యాదవ్,ఎన్.కృష్ణ గౌడ్,కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,చేలక శ్రీధర్,గుండె నరేష్,కొత్త బాలు యాదవ్,సతీష్,రావుల



శ్రీకాంత్,బాబు,చినశీగిని నాగేష్,ఏలూరు సత్యనారాయణ,కొలిచేలిమి కృష్ణ,మెట్టు మహేందర్,చినశీగిని సుధాకర్,బత్తుల కుమార్,చిక్కుడు సత్యనారాయణ,చంద్రమౌళి చారి,లింగం ముదిరాజ్,అంకం చందు,పవన్ సింగ్,మేడబోయిన సాయి కృష్ణ,ఆనంద్,పుష్ప,హర్షవర్ధన్,మణిదీప్,శ్యామ్ రెడ్డి,సాయి గౌడ్,సుభాష్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మౌలిక వసతుల సమస్యలపై జోనల్ కమిషనర్‌కు తుంగతుర్తి రవి వినతి పత్రం

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మేడిపల్లి మరియు పీర్జాదిగూడ డివిజన్లలోని పలు కాలనీలు ఎదుర్కొంటున్న తీవ్రమైన మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పీర్జాదిగూడ మున్సిపల్ అధ్యక్షులు తుంగతుర్తి రవి శనివారం రోజున ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ…మేడిపల్లి,పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలోని ధరణి కాలనీ,బిపిఎం కాలనీలతో పాటు పలు కాలనీల ప్రజలు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలి.మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని,గుంతలమయంగా మారిన అంతర్గత



రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి,కొత్త సీసీ రోడ్లను నిర్మించాలని,వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీలకు క్రమబద్ధంగా,స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలన్నారు.?ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ చింతం,వైస్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి కృష్ణ రెడ్డి,జాయింట్ సెక్రటరీ జగతి శ్రీనివాస్,జలగం శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సహాయం పై అవగాహన సదస్సు

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 16**

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ మండలం నడివాడ గ్రామపంచాయతీ పరిధిలో ఉచిత న్యాయ సహాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది యాసాది చెన్న మల్లా రెడ్డి గ్రామస్తులకు చట్టపరమైన హక్కులు మరియు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు.పేదలు,చిన్నారులు మహిళలు, షెడ్యూల్డ్ కులాలు/తెగలు, నేరారోపణ గురై విచారణ ఎదురుకుంటున్న నిందితుల కు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడం, కోర్టు ఫీజుల మినహాయింపు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ..ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న రైతుల కోసం ప్రవేశపెట్టిన 'ఋణ మార్పిడి ' పథకంపై అవగాహన కల్పించారు. దీని ద్వారా అధిక వడ్డీ అప్పులను బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలలోకి మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు.దీర్ఘకాలంగా కోర్టుల్లో పెండింగ్‌లో



ఉన్న సివిల్, రాజీ కి వీలున్న క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో త్వరగా పరిష్కరించుకోవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.చట్టపరమైన సలహాలు లేదా సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 ను సంప్రదించాలని సూచించారు. ఈ సదస్సులో గ్రామ సర్పంచ్ మైదాం విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# మహిళల భద్రత మనందరి బాధ్యత.స్టాండ్ విత్ హర్

**●అయ్యగారి పల్లి గ్రామం నందు షీ టీం అవగాహన కార్యక్రమం**

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 16**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యగారి పల్లి గ్రామం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (100 రోజుల పని) కింద పనిచేస్తున్న మహిళా మరియు పురుష కార్మికులకు మరియు గ్రామ ప్రజలకు మహబూబాబాద్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై కుమారి. సునంద మాట్లాడుతూ: మహిళల భద్రత, బహిరంగ ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

అలాగే ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫోన్ కాల్స్, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా మోసాలు మరియు ఆన్‌లైన్ వేధింపుల నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక సమస్యలను తెలియజేస్తూ, బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు.

మహబూబాబాద్ షీ టీం నెంబర్: 8712656935,

అత్యవసర నెంబర్: డయల్ 100/112,





సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930,

మహిళ హెల్ప్ లైన్ నెంబర్: 181/1091.

చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098,

రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్య మరియు కుటుంబ సమస్యలు తలెత్తుతాయని వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో 160 మంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసే కార్మికులు మరియు గ్రామ ప్రజలు,

షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు.

# జస్టిస్ డా.గుండా చంద్రయ్య కు నివాళు లర్పించిన జన్నారం దళిత సంఘాల నాయకులు

**మే 16 జనసముద్రం న్యూస్ రిపోర్టర్ ఖానాపూర్ కాన్స్టెన్సీ**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ముద్దుబిడ్డ డా.జస్టిస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి గుండా చంద్రయ్య ఈరోజు తెల్లవారుజామున హైదరాబాదులోని తన నివాసంలో ఆయన పరణించారు ఈ సందర్భంగా ఆయనకు జన్నారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దళిత సంఘాల నాయకులు ఈరోజు జన్నారం మండలంలోని ఆయన ఫోటోకు పూలమాలలు వేసి



నివాళులర్పించారు మారుమూల గ్రామమైన జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుండా చంద్రయ్య హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టి అదే విధంగా మానవ హక్కుల సంఘం చైర్మన్ గా ఎన్నో పదవులను ఆయన తెలంగాణ ప్రజలకు అందించినా రాష్ట్రంలోని అందరి మదిలో నిలిచారు ఈ సందర్భంగా జన్నారం మండల ప్రజలు ఆయన మరణించాడు అని తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు జన్నరం మండల అధ్యక్షులు దాముకా కరుణాకర్ అక్కవతల దేవయ్య పిట్ల రాజారావు బొట్ల సంజీవ్ మాల మహానాడు మండల జనరల్ సెక్రెటరీ కండ్లే శ్రావణ్ కుమార్ కోడి ఇసాక్ తౌట్ సంజీవ్ కొండ కొంద్దుకూరి ప్రభుదాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించేంతవరకు పోరాడుతాం - సిపిఐ

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

ఘట్కేసర్ జిహెచ్ఎంసి పోచారం డివిజన్ ఆర్ జి కె కాలనీలో సిపిఐ జిల్లా నాయకులు కల్లూరు జై చంద్ర ఆధ్వర్యంలో డీజిల్,పెట్రోల్,గ్యాస్ కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ ఆందోళన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏవైఎఫ్ మండల కార్యదర్శి సదాశివ,సిపిఐ మండల నాయకులు ఈ మురళి,శాఖ కార్యదర్శి శ్రీనివాస్ చౌదరి,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి పాండు,సత్యనారాయణ,సత్య నారాయణ,డి,యాదవ్,శ్యామ్,వినోద్ రెడ్డి,భాస్కర్,పద్మారావు,మోహన్,రవి తదితరులు పాల్గొన్నారు.




# మోదీ పిలుపుతో ఇవి వైపు అడుగులు

**ఇంధన సంక్షోభ నివారణకు ప్రజలంతా ముందుకు రావాలి- వైయస్సార్**

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

ఘట్కేసర్:-ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాలు,ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన సంక్షోభ నివారణకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వైపు అడుగులు వేయాలని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పర గల్లా కరుణాకర్ నూతనంగా



ఇవి స్కూటీని కొనుగోలు చేయగా,శనివారం రోజున మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,ఘట్‌కేసర్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తో కలిసి ఆ వాహనాన్ని పరిశీలించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'గ్రీన్ ఇండియా -- క్లీన్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కుటుంబం కనీసం ఒక ఎలక్ట్రిక్ వాహనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి.దీని ద్వారా పెట్రోల్,డీజిల్ వినియోగం తగ్గి,ఇంధన సంక్షోభానికి పరిష్కారం దొరకడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా మన వంతు బాధ్యత నిర్వర్తించిన వారమవుతాం" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొనుగోలు చేసిన ధాన్యం తరలింపునకు సరిపడా లారీలను కేటాయించాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 16,2026 :





ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను కేటాయించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం తరలింపునకు లారీలను కేటాయించే గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి నిబంధనలకు అనుగుణంగా తాలు, తప్ప, ఎలాంటి మట్టి గడ్డలు లేని, నిర్దేశిత తేమ శాతంతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసి తరలించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం తరలింపుకు సరిపడా లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, లేని పక్షంలో సంబంధిత గుత్తేదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఐకెపి, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జైపూర్ మండల తహసీల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుంచి నిబంధనలు మేరకు ఎఫ్ ఏ క్యూ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు తప్ప, తాలు, మట్టి గడ్డలు లేని ధాన్యాన్ని తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం తెలిపే పరికరాలు, టార్పాలిన్లు, ఇతర పరికరాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యత,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 16, 2026:





పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో పారిశుద్ధ్యం, రోడ్డు విస్తరణ పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రజలకు త్రాగునీరు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తద్వారా ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని, వ్యాధుల నియంత్రణలో పరిశుభ్రత కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం హరహదారి విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, అభివృద్ధి పనుల అనంతరం రహదారి ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ప్రజలతో మాట్లాడి వార్డులో నెలకొన్న సమస్యల వివరాలు తెలుసుకొని అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 6వ వార్డులో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, లక్షెటి పేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు సంబంధించి రైతుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు వేగంగా తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలో వ్యవసాయం పండగలా ఉండగా నేడు కాంగ్రెస్ పాలల్లో దండగలగా మార్చారు

**●రైతులు పండించిన ప్రతి గింజను తేమ కటింగ్ చేయకుండా కొనుగోలు చేయాలి**

**●-మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి:





బీబీనగర్:-రైతులు పండించిన ప్రతి గింజను నూకలు కటింగ్ చేయకుండా వడ్లను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని మాజీ బీబీనగర్ మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం రోజున బీబీనగర్ మండల బట్టుగూడ గ్రామంలో కాదాంబర్ రైస్ మిల్లు యాజమాన్యంతో బిఆర్ఎస్ పార్టీకి మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,ఆర్యవైశం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి లతో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వడ్లను రైస్ మిల్లు యాజమాన్యం తేమ పేరుతో కటింగ్ చేయడం సరి కాదని,దానివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు.కొనుగోలు కేంద్రాలలో నెల రోజులుగా ధాన్యం రాశులు అలాగే ఉండిపోవడం మిల్లర్లు ధాన్యం ఎత్తుక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు.వర్షం భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,అధికారులు పట్టించుకోవడ లేదని వారు విమర్శించారు.కొనుగోలు కేంద్రాలలో వడ్లు పేరుకపోయిన లారీలు ఎందుకు రావడం లేదు అని ప్రశ్నించారు.ప్రారంభోత్సవలు రిబ్బన్ కటింగ్ కార్యక్రమాలకు వచ్చే ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలపై మాత్రం స్పందించడం లేదని అన్నారు.ప్రతి గింజలు కొనుగోలు చేయాలని వారు కోరారు.మూడు నుంచి నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలలో ముందు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని,రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఇస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బట్టుగూడెం మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి,చిన్నరావులపల్లి సర్పంచ్ కొమురె శ్రీకాంత్,బ్రాహ్మణపల్లి సర్పంచ్ కొలను శ్రీవాణి కృష్ణారెడ్డి,చిన్నరావులపల్లి మాజీ ఉపసర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అమృతం శివ,సోము రమేష్,బానోత్ నరేందర్ నాయక్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వడకల శివ,రైతులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ బూడిదతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు : మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 16.

**- రైతులకు పంట నష్టం, ప్రజలకు ఆరోగ్య ఇబ్బందులు.**

**- గ్రామ కమిటీల ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక-మణుగూరు మండలాల మధ్య నిర్మించిన బీటీపీఎస్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిద కారణంగా పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీటీపీఎస్ ప్లాంట్‌ను కాలం చెల్లిన పాత పద్ధతుల్లో నిర్వహించడం వల్ల వాతావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతోందన్నారు. ప్లాంట్ నుంచి వచ్చే బూడిద గ్రామాలపై కురుస్తుండటంతో ప్రజలు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.చెరువులు, కాలువలు బూడిదతో నిండిపోవడంతో ఆ నీరు వ్యవసాయానికి పనికిరాకుండా పోతోందని, దీనివల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని, రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ బీటీపీఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీటీపీఎస్ నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులను స్థానిక గ్రామాల అభివృద్ధికి వినియోగించడం లేదని, కనీసం రోడ్ల వెంట మొక్కలు నాటడం, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడం వంటి పనులు కూడా చేయడం లేదని విమర్శించారు.బీటీపీఎస్ ప్లాంట్ కారణంగా ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని, వాతావరణంలో తేమ శాతం తగ్గిపోతుందని అన్నారు. కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని అన్నారు .ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే గ్రామాల వారీగా కొత్త కమిటీలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కాలుష్య నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్లాంట్‌ను మూసివేయాలని ఆయన అన్నారు. సమావేశంలో స్థానిక గ్రామస్తులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ సైనికులు భాస్కర్ రెడ్డి, మనిధర్, కుందూరు, మురళి, అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం.

మహేశ్వరం, మే 16, జనసముద్రం న్యూస్:



మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేశ్వరం గ్రామంలో ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం గ్రామానికి చెందిన ఇప్పలపల్లి రవీందర్ రెడ్డి గత కొంతకాలంగా మనస్థాపానికి గురై ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. ఈనెల 10న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో రవీందర్ రెడ్డి ఇంటి నుండి బయటకు వెళ్లి రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన మొబైల్ ఫోన్ కు సంప్రదించగా ఫోన్ ఇంట్లో నే మరిచినట్లు తెలిపారు. ఆయన ఆచూకీ కోసం బంధువుల వద్ద, ఇరుగు పొరుగుల వద్ద ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అతని వయసు 53 సంవత్సరాలు. వృత్తి వ్యవసాయం, ఎత్తు 5.6 అడుగులు, తెల్లని రంగు, తెలుగు భాషలో మాట్లాడగలరని పేర్కొన్నారు. ఇటువంటి గుర్తులు గల వ్యక్తి ఎవరైనా కనిపిస్తే మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. ఫోన్ నెంబర్లు 9885770881, 8712 662684, 8712662368, 8712662404 అనే ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్

జనసముద్రం న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జూడో మాస్టర్ పర్వీజ్ సోదరుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.అక్బర్.ఈ వేడుకలో మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి,పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షుడు ఎండి.మోయిన్, నాయకులు ఏలుగుల నరేందర్,ఎండి మస్తాన్,షానూర్ పాషా,మిస్బా తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని మహిళ మృతి

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాసుకుంట వద్ద బైక్ ను ఢీ కొట్టిన టిప్పర్ లారీ బైక్ పై ప్రయాణిస్తున్న భార్యభర్తలు.బైక్ పైన నుంచి మహిళ కిందపడి అక్కడికక్కడే మృతి.మూటకొండూరు(మండలం) అరె గూడెం బరిగే నర్సంహ్మ దంపతులగా వారిగా గుర్తింపు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి,





**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 16, 2026:

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం కన్నెపల్లి, గూడెం, నంబాల, వెల్గనూరు లలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. వడ్ల బస్తాలను సరైన రీతిలో నింపాలని, తూకం నిబంధనలు పాటించాలని, కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు తరలించాలని, గోని సంచులు, అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు అందించిన వరుస సంఖ్య ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం బస్తాల తరలింపు ప్రక్రియలో హమాలీలు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని తెలిపారు. ధాన్యం తరలింపు వేగవంతం చేసేందుకు తగినంత మంది హమాలీలను పనిలోకి తీసుకోవాలని, రోజుకు కనీసం 50 లారీలు తగ్గకుండా దండేపల్లి మండలంలోని వడ్ల కేంద్రాలకు పంపాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎ పి ఎం, సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# మృతురాలి కుటుంబానికి పరామర్శ,

**●నివాళులు అర్పించిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16:



భీమారం మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ నరహరి సంతోషి రెడ్డి మృతి చెందడంతో, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, నల్లాల ఓదెలు శనివారం రోజున భీమారం గ్రామానికి విచ్చేసి మృతురాలి ఇంటి వద్ద మృతదేహానికి పూలదండ వేసి నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# అతిథిగా జాక్వెలిన్ మెరుపులు?

వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణం చేసే కథా నాయిక యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నయీ నవేలి'. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నట్లు సమాచారం. "జాక్వెలిన్ ఇందులో అతిథిగా కనిపించినా.. ఆమె పాత్ర కథాంశానికి కీలకంగా ఉండనుంది. ప్రస్తుతం ఈ విషయాన్ని చిత్రబృందం గోప్యంగా ఉంచుతున్నప్పటికీ.. ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసిందామె. ఇంతక ముందు జాక్వెలిన్, యామి.. 'భూత్ పోలీస్' చిత్రంలో కలిసి నటించారు" అని బాలీవుడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జానపద కథల నుంచి ప్రేరణ పొందిన హారర్ కామెడీగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఆనంద్ ఎల్.రాయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి ప్రత్యేక పాటలతో అలరించే జాక్వెలిన్.. ఈసారి అతిథిగా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

## ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్ట్స్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా




ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



# క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

# కొన్ని చిత్రాలు నాకో పీడకల

నేటి కాలంలో నిజాన్ని మరీ ఎక్కువగా మాట్లాడితే సినిమా కూడా ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక సోనాక్షి సిన్హా. వైవిధ్యమైన కథలతో ఇటు వెండితెరపై.. మరోవైపు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్న నాయికీమె. త్వరలో ఈ భామ.. నటి జ్యోతికతో కలిసి 'సిస్టమ్' అనే లీగల్ డ్రామాతో అమెజాన్ ప్రైమ్ వేదికగా అలరించడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి.. రాబోయే ఈ సినిమా, తన కెరీర్ ప్రారంభ రోజులు, పరిశ్రమ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ఈ సినిమాలో నేను నేహా రాజ్‌వంశ్ అనే ప్రాసిక్యూటర్‌గా కనిపించనున్నా. తన విలువలు, సూత్రాల కోసం గట్టిగా నిలబడే మహిళ ఆమె. సరైనది సాధించడానికి పోరాడుతుంది. నేను ఇంతక ముందెప్పుడూ లాయర్ పాత్ర పోషించలేదు కాబట్టి.. ఇందులో న్యాయవాదిగా నటించడం ఆసక్తికరంగా అనిపించింది. ఒక నటిగా కోర్టు సన్నివేశాల్లో నేను లీనమైపోయాను. ఇందులో నటి జ్యోతికతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవం. అలాంటి అద్భుతమైన నటితో కలిసి పనిచేయడం వల్ల నాలోని నైపుణ్యాల్ని మరింత మెరుగు పరుచుకోనే అవకాశం వచ్చింది".



### క్లిష్ట సమయాల్లో ఉన్నాం

"ప్రస్తుత కాలంలో ఒక కథను నిజాయతీగా చెప్పడం చాలా కష్టమైపోతుంది. క్రియేటర్స్‌గా మనం క్లిష్టమైన సమయాల్లో ఉన్నాం. గతంలో ఉన్నంత స్వేచ్ఛ ఇప్పుడు మాకు లేదు. నిజాన్ని మాట్లాడటం ఇప్పుడు కష్టంగా మారింది. సమాజంలోని యథార్థమైన నిజాలను తెరపైకి తీసుకురావాలంటే భయపడాల్సిన వాతావరణం ఉంది. ప్రస్తుత పరిస్థితుల వల్ల కథలను ఎంచుకునేటప్పుడు దర్శకనిర్మాతలు కూడా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉండే ఇతివృత్తాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు రాబోయే 'సిస్టమ్' వ్యవస్థలోని లోసుగులను ప్రశ్నించేదే అయినా... ఇలాంటి కథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక సవాల్‌తో కూడుకున్న పని".

### తప్పు చేసినా ముందుకు సాగడమే

"కొన్ని ప్రాజెక్టులు నాకు పీడకలల్ని, పశ్చాత్తాపాన్ని మిగిల్చాయి. ఆ చిత్రం కథ, పాత్ర బాగుందని భావించి మీరు దానిలో భాగమవుతారు. కానీ ఆ తర్వాత అది వేరే విధంగా రూపుదిద్దుకుంటుంది. షూటింగ్ జరుగుతున్న సమయంలో పరిస్థితులు మారిపోతాయి. దాంతో మీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. 'అసలు నేను దీన్ని ఎందుకు ఒప్పుకున్నాన'ని మదన పడతారు. మీకు అక్కడ ఉండాలనిపించదు. నా విషయంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలానే జరిగాయి. అయినా నేను ఏ సినిమానూ వదులుకోను. నేను చేయాల్సిన పని ఏదైనా దాన్ని బాగా చేసి ముందుకు సాగాలి. జీవితంలో ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారు. మనం కూడా అంతే.. ముందుకు సాగిపోవడమే".

### దీనికి సోషల్ మీడియా ఓ కారణం

"నేను చిత్రపరిశ్రమకు వచ్చి 15ఏళ్లకు పైగానే అవుతుంది. అప్పటి నుంచి నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను సినీరంగంలోకి అడుగుపెట్టినప్పటితో పోలిస్తే.. ఇప్పుడు పరిశ్రమ చాలా మారిపోయింది. అందుకు సోషల్ మీడియా పెరుగుదల కూడా ఒక కారణమే. అప్పట్లో సోషల్ మీడియా ఉన్నప్పటికీ.. దాని ప్రభావం అంతగా ఉండకపోయేది. అందుకే నేను కాస్త అనుకూలమైన సమయంలోనే చిత్రపరిశ్రమకు వచ్చానని అనిపిస్తోంది. అనుభవం నన్ను మెరుగైన నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దడమే కాకుండా ఒక వ్యక్తిగా నాలో మార్పును కూడా తీసుకువచ్చింది. నేను పని మొదలు పెట్టినప్పుడు అక్షరాలా ఒక పసిపాపను. అప్పటితో పోలిస్తే.. ఇప్పుడు నేను పూర్తిగా భిన్నమైన వ్యక్తిని".

# అగ్రతారల మూవీకి త్రిష దూరం

## కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ - రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ - రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ



తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

## 23వ వార్డు లో జరిగిన పారిశుద్ధ్య పనులు







**జనసముద్రంన్యూస్,మాచర్ల, మే 16 :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు శనివారం 23వ వార్డులో పారిశుద్ధ పనులను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు తోపాటు మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, డీఈ రాఘవ, వార్డు లో నాయకులు మున్నా రాంబాబు యాదవ్, కామనబోయిన కాశి లింగం, మున్నా హనుమంతు, టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ, వీర్ల లింగయ్య పాల్గొని డ్రైనేజీ పనులు, వ్యర్ధాల క్లీనింగ్, తాగునీటి సమస్యలను దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో చేయించడం జరిగింది.

## చిన్న వెంకన్న సేవలో ఎం. హరి జవహర్‌లాల్



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 16**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ ఎండోమెంట్స్ శాఖ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం. హరి జవహర్‌లాల్ దంపతులు శనివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ
అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు చేసి స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో వి త్రినాధరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. వీరితోపాటు ఆలయ అధికారులు డిఈవో వై. భద్రాజి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివి. భాస్కర్, డిఈ టి .సూర్యనారాయణ, ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, సూపరిన్టెంట్ , అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 16**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం ఏలూరు వాస్తవ్యులు కే నాగభూషణం కుటుంబ సభ్యులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు.
దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన



బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## ఆర్టీసీ కాంట్రాక్ట్ ఉద్యోగి గుండెపోటుతో మృతి



**- కొయ్యలగూడెం: ఆర్టీసీ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న కొడపాక సోమాచారి గుండెపోటుతో మృతి చెందాడు.**



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, మే16,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం,
కొయ్యలగూడెం,బస్సు స్టాండ్ అనౌన్సర్ ఉద్యోగిగా అతను సేవలందించేవాడు. 15వ తేదీ రాత్రి విధులు ముగించుకుని స్వగ్రామం అచ్చుతాపురం చేరుకున్న సమయంలో గుండెపోటుకి గురైనట్లు బంధువులు తెలిపారు. సోమాచారి మృతదేహాన్ని శనివారం జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్ సందర్శించి నివాళులు అర్పించారు. ప్రయాణికులతో సౌమ్యంగా మాట్లాడడంతో పాటు ఆర్టీసీ సిబ్బందితో సోమాచారి కలుపుకోలుగా వ్యవహరించి అందరి మన్ననలు పొందాడు. అవివాహితుడైన సోమాచారి మృతి పట్ల ఆర్టీసీ ప్రయాణికుల సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. అచ్చుతాపురం గ్రామంలో సోమాచారి అంత్యక్రియలకు కొయ్యలగూడెం కి చెందిన పలువురు హాజరై అంతిమ వీడ్కోలు పలికారు.

## ఎల్కతుర్తి మండలంలో 20 గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి
## బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్





**ఎల్కతుర్తి, మే 16(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని 20 గ్రామాల పరిధిలో ఉన్న గొలుసుకట్టు కాలువలు, పిల్ల కాలువల దుస్థితిపై బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు మొద్దునిద్ర వీడి తక్షణమే కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో హైడ్రా తరహా విచారణలు, కూల్చివేతల పరిస్థితులు తలెత్తకముందే అక్రమణలకు గురైన గొలుసుకట్టు కాలువలు, కెనాల్ కాలువలను గుర్తించి పునరుద్ధరించాలని కోరారు.కాలువల్లో పూడిక పేరుకుపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రతి ఏటా వర్షాకాలంలో మండలంలోని 20 గ్రామాల రైతులు, ప్రజలు ముంపు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీరు సాఫీగా పారేలా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.బావుల వద్ద ఉన్న కెనాల్ కాలువలు, పొలాలకు నీరందించే పిల్ల కాలువలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. వర్షపు నీరు పంట పొలాల్లోకి చేరకుండా చూడటం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. మురుగు కాలువలు, ప్రధాన కాలువల అనుసంధానాన్ని సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు.రైతుల ప్రయోజనాలు, ప్రజల ఆస్తులను పణంగా పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ఆడెపు శ్రీవర్ధన్, కొడం రమేష్, మాటూరు విద్యాసాగర్, చీరాల రంజిత్, సూదిరెడ్డి సాయిరెడ్డి, రవి తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# సేంద్రియ ఎరువును వాడడం తోనే అధిక దిగుబడి సాధ్యం.

- వ్యవసాయంలో వున్న సంతృప్తి మరెక్కడలేదు..
- కసుమగిరి రైతు ఉత్పత్తి సంస్థ సేవలు ప్రభుత్వానికి సమానంతో కృషిచేసారని కితాబు.
- 32ఏళ్ళ ఉద్యోగ సర్వీస్ లో ఎలాంటి సంతృప్తి లేదన్న విశ్రాంతి ఉద్యోగి .
- జాతీయ స్థాయి గౌరవ పురస్కారాన్ని అందుకున్న కె,చిక్కన్న.
- ఇతర రైతులుకు ఆదర్శంగా సూర్పిగా నిలిచిన ఆయనకు అభినందనలు తెలిపిన జర్నలిస్ట్, సి,ఇఓ,లు.





**కుందుర్పి, మే, 16,జన సముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో కుసుమ గిరి రైతు ఉత్పత్తి సంస్థచే హెచ్, ఆర్, 13 రాగి విత్తనాలతో రాగి పంట సాగుతో సేంద్రియ ఎరువుల వాడకంతోనే ఒక ఎకరాకు 23 కింటాలు ,6ఎకరాలుకు 138కింటాల్ దిగుబడి సాధ్యమైందని, జాతీయస్థాయి పురస్కార అవార్డు గ్రహీత, ప్రగతిశీల రైతు , విశ్రాంతి ఉద్యోగి కె,చిక్కన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శినమజ్జనపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతమైన బొంబారల్లి గ్రామంలో రైతు, విశ్రాంతి పొందిన చిన్న పరిశ్రమల రాష్ట్ర స్థాయి అధికారి, చిక్కన్న వ్యవసాయ క్షేత్రంను కుందుర్పి మండలం ఓ సీనియర్ జర్నలిస్టు, కుసుమ గిరి రైతు ఉత్పత్తి సంస్థ, సీఎం, నర్సింహమూర్తి లు ఇరువురు సందర్శించారు.
రాగి పంటలో అధిక దిగుబడిని ఆ రైతు ఎలా సాధించారని జర్నలిస్ట్ పరిశోధనాత్మకంగా వార్తను మలచేలా పాఠకులకు అందించాము. ఆ రైతు జర్నలిస్ట్ లు తో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాను పేదరిక కుటుంబంలో జన్మించనని తెలిపారు. తనకు 26 ఎకరాల వ్యవసాయ క్షేత్రం కలదన్నారు, తాము ఇక్కడే నివాసం ఉంటూ పాడిపంట అభివృద్ధికి అనునిత్యం కష్టపడేలా కృషి చేస్తామని తెలిపారు. కుందుర్పి గ్రామంలో వెలిసిన కుసుమగిరి రైతు ఉత్పత్తి దారుల సంస్థ , సీఈఓ, నరసింహ మూర్తి రైతులకు పళ్ళమొక్కలు, తార్పాలు, పంట విత్తనాలను విరివిగా సహాయం చేశారన్నారు. ఇక మిదట సహాయం అలాగే విరివిగా రైతులకు చేరవేలన్నారు. ఈ సంస్థ రైతులకుసహాయ సహకారాలును ఇంచు మించు ప్రభుత్వానికి సమానంగా చేరవేసేలా కృషి చేశారని ఆయన ఆ సంస్థను సేవలును ప్రశంసించారు. తాను పేదరికం నుంచి అష్టకష్ట పడి వ్యవసాయం సాగుతోనే ఎదిగానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆరు ఎకరాల రాగి పంటలు సాగులో దిగుబడి సాధించినని వివరించారు.



ఇకపైనతన బాధ్యత జవాబు దారితనం మరింత పెరిగిందని పేర్కొన్నారు.
తనకు జాతీయస్థాయి గౌరవం లభించడం చాలా గొప్ప విషయం అన్నారు. తద్వారా తాను అంకితభావంతోను వ్యవసాయ క్షేత్రంలోనే నివాసం వుండి,పంటదిగుబడి సాగుతో తనకు న్యాయం జరిగిందని, తనకు చాలా సంతోషం వేసిందన్నారు. పంట అధిక దిగుబడి ఎలా సాధ్యమైంది అంటే తన వ్యవసాయ క్షేత్రంలోని 50 పాడి పశువులు పై చిలుకు గా ,ఏనుములు పెంచి పోషిస్తానన్నారు. వీటి ద్వారా వచ్చిన పేడ సేంద్రియ ఎరువులు, తమ వేదవతి నీరు సమాంతర కాలువచే , చెక్ డాం ద్వారా నీరు పుష్కలంగా లభ్యంతోనే దిగుబడే ఆశాజనకంగా సాధ్యమైందన్నారు. ఈ వ.క్షేత్రంలోని చెక్క డాం ద్వారా మామిడి ,త్యాగ గంధం, కానీగా, ఆకు,వేప, కొబ్బరి, పంటలను సాగు చేస్తాన్నారు. ఫలితంగా పలు చెట్ల ఆకుల మొక్కలను పేడను మిశ్రమం చేసి పంట సాగు చేయడానికి విని యోగిస్తామన్నారు. వ్యవసాయంలో ఉన్న సంతృప్తి సంతోషం మరెక్కడ లేదన్నారు. తాను 32 ఏళ్ల పాటు కర్ణాటకలో రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు రాష్ట్రస్థాయి అధికారిగా గుల్బర్గా, బెల్గాం, మంగళూరు, మైసూర్ ,పీన్య, తుముకూరు, పట్టణాలలో పని చేశానన్నారు. కానీ ఈ ఉద్యోగం రంగంలో ఏనాడు తనకు అత్మ సంతృప్తి లభించలేదన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు, సూచనల మేరకే పంట సాగులో అధిక గుడి దిగుబడి సాధ్యమైంది అన్నారు. జాతీయ స్థాయి గౌరవం దక్కడం చాలా గొప్ప విషయం అన్నారు. తద్వారా వ్యవసాయ క్షేత్రంనే నివాసం వంటసాగుతో మందుకు కొనసాగడంతో మనకు న్యాయం జరిగిందని, ఇది చాలా సంతోషం ఇచ్చిందన్నారు. ఫలితంగా అనునిత్యం తనకు పదిమంది వ్యక్తులకు ఉపయోగ పడాలన్నదే నాముఖ్య ఉద్దేశం అన్నారు. ఏడాది పొడుగునా తన వ్యవసాయ క్షేత్రంలో 20 మంది కూలీలకు తన పంట సాగుతో జీవనోపాధి కల్పించడం పట్ల సంతోషం కలిగిందన్నారు. తనకు సమగ్ర కృషి శ్రేష్ట ప్రశంస పత్రాలు తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కర్ణాటకలోను ప్రశంస పత్రాలు అందుకున్నానని వివరించారు. ఆయనకు విలేకరి,సిఇఓలు ఈసందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో జాతీయ స్థాయిలో ప్రశంస పత్రాలు అందుకోవాలని కోరారు. ఈనెల 6న తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు పట్టణంలో ఐకార్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినిట్స్ రీసర్చ్ లో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, ఐసి డైరెక్టర్ ,జనరల్, ఎమ్మెల్ జాట్ పురస్కారంను చిక్కన్న అందుకోవడంకు అర్హుడని అన్నారు. ఈ ఎంపికను 18 మంది రైతులు ఎంపిక కాగా, అందులో నేను ఒక్కడని చెప్పారు. కర్ణాటకలో కాయక రత్న ప్రశంస పత్రాన్ని అందుకున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏది ఏమైనా మండల ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన బొంబేరళ్ళి గ్రామవాసి కష్టం కృషి పట్టుదల ఓర్పు సహనంతోనే చిక్కన్న సేంద్రియ ఎరువులు వాడి, అంకితభావంతో పంట సాగు చేయడంతోనే ఒక ఎకరాకు 23 కింటాలు చొప్పన 6ఎకరాలకు 180 కింటాల్ దిగబడి సాధించి జాతీయస్థాయి గౌరవ ప్రశంస పత్రాన్ని మంచి గుర్తింపు తెచ్చి పెట్టేలా తెలంగాణ రాష్ట్ర హైదరాబాదులో పొందడం ఎందరికో స్ఫూర్తిదాయకంగా ఆదర్శంగా రైతులుకు నిలిచడం విశేషంగా ఆకట్టుకుంది.

## రాష్ట్రస్థాయి ఎఐవైయఫ్ విద్య, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి.
## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట,**
**పల్నాడు జిల్లా, మే 16;**
జూన్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు కోటప్పకొండ లో జరుగు రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయవలసిందిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ అక్కినేని వనజ కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడవవలసిన యువతను పెడత్రోవ పట్టకుండా సరైన మార్గంలో నడిపించుటకు యువత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు క్రమశిక్షణ కలిగిన యువతను దేశానికి అందించుటకు ఈ క్లాసులు దోహదపడతాయని ఆమె అన్నారు. ప్రధాని మోడీ ఇటీవల ప్రకటించిన పొదుపు పథకాన్ని తప్పు పట్టారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 2014 నుండి ఒక బేరల్ క్రూడ్ ఆయిల్ ధర 50 నుండి 70 డాలర్లు ఉన్నప్పటికీ కూడా కేంద్రం ఆయిల్ ధరలు పెంచుకుంటూనే పోయింది.2026 ఫిబ్రవరి 28 రోజున ఇరాన్ పై అమెరికా యుద్ధం ప్రారంభమైన నాటికి కూడా క్రూడాయిల్ ధర 70 డాలర్లు మాత్రమే ఉన్నది. అయినప్పటికీ మన డీజిల్ పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతూనే ఉన్నాయి. ఇది ఇప్పటికి ఇప్పుడు వచ్చింది కాదు గత కొన్ని సంవత్సరాలుగా చమురు వినియోగం పెరుగుతూ వస్తున్నది. దానికి తగు విధముగా దేశంలో చమురు ఉత్పత్తిపై కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలకు తలవంచి రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఇరాన్ నుండి గ్యాస్ కొనుగోలు నిలిపివేయుట జరిగింది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం తన కేంద్ర సంస్థ





లైనటువంటి ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులను దుర్వినియోగం చేసి సర్ పేరిట పశ్చిమ బెంగాల్లో 91 లక్షలు ఓట్లను తొలగించటం అనంతరం జరిగిన ఎన్నికల్లో బిజెపి గెలవడం దీనికి తార్కాణం అన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను కూడా తమకు అనుకూలంగా మార్చుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా కూడా ప్రధాని నరేంద్ర మోడీ పెట్రోలియం శాఖ మంత్రులు దఫ దఫాలుగా ఆయిల్ నిల్వలు పెద్ద ఎత్తున ఉన్నాయని దేశానికి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రకటనలు చేస్తూ ఎన్నికల తరువాత ఆయిల్ రేట్లు పెంచుతారని ప్రతిపక్షాలు మాపై దుమ్మెత్తి పోస్తున్నారని ఎన్నికల తరువాత కూడా ఒక పైసా ఆయిల్ రేట్లు పెంచబోమని ఎలాంటి ఆధారాలు లేని ప్రతిపక్షాల విమర్శలను నమ్మవద్దని దేశ ప్రజలకు తెలిపారు. కానీ నేడు ఐదు రాష్ట్రాల ఎన్నికల అయిపోగానే పెద్ద ఎత్తున పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచడం జరిగిందని ఆమె తీవ్రంగా విమర్శించారు. రూపాయి విలువ పతనం అంచున 96.07 కు పడిపోయిందని ఆమె విమర్శించారు. కేంద్ర విధానాల ఫలితంగా ఎక్స్చేంజి ట్రేడ్ మార్కెట్ లక్షల కోట్ల రూపాయలు నీరైపోతున్నాయని దీనివల్ల దేశంలో ఆర్థిక సంక్షోభం తలెత్తుతోందని యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని వ్యవసాయం కుంటుపడి పోతుందని ఎరువుల కొరత తీవ్రమైపోతోందని రైతాంగం వ్యవసాయం నిర్వీరమైపోతున్నాయని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు.
ఏది ఏమైనా దేశానికి యువత సరైన మార్గంలో నడుచుకొనుట ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం రాజకీయాల్లో ముఖ్యమైన అంశాలు సైద్ధాంతికంగా అనేక విషయాలను ఈ శిక్షణా తరగతులలో తెలుసుకొనే అవకాశం ఉందని జూన్ 1 నుండి 4వ తేదీ వరకు జరిగే ఈ క్లాసులలో యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్లాసులు నడుపుటకు సరిపడు ఆర్థిక హార్థిక సహకారాలను ప్రజలు అందరూ అందించాలని ఆమె కోరారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ వై. చెంచయ్య , సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కాసా రాంబాబు, మహంకాళి సుబ్బారావు, శ్రీను నాయక్, రాంబాబు నాయక్, కోయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పి జడ్పీటీసీ రాధాస్వామి కన్నుమూత

**కుందుర్పి,మే, 16,జనసముద్రం న్యూస్:**
కుందుర్పి మండల జడ్పీటీసీ సభ్యులు రాధాస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశారు.
రాధాస్వామి మృతి వార్త తెలిసిన వెంటనే స్థానిక



ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు సంతాపం తెలియజేస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా రాధాస్వామి గుర్తింపు పొందారు. ఆయన మరణం కుందుర్పి మండలానికి తీరని లోటని స్థానికులు పేర్కొంటున్నారు.

## టిడిపి సెంట్రల్ ఆఫీసులో మే 27 28 తేదీల్లో మహానాడు నిర్వహణ

- ఆయిల్ క్రైసెస్, పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ మోడ్లో మహానాడు
- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.




**నెల్లూరు, మే 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మే 27, 28 తేదీల్లో జరగబోయే పసుపు పండగ మహానాడు ఈసారి హైబ్రిడ్ మోడ్లో జరపాలని పార్టీ నిర్ణయించింది. పశ్చిమాసియా యుద్ధం, ప్రస్తుతం దేశంలో ఉన్న ఆయిల్ క్రైసిస్(చమురు సంక్షోభం ) బాధ్యతగా వ్యవహరించాలని జాతీయ అధ్యక్షులు భావించా రూ. పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మే 27, 28 తేదీన హైబ్రిడ్ మోడ్లో జరిగే మహానాడులో పొలిట్ బ్యూరో సభ్యులు, స్టేట్ బాడీ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1848 క్లస్టర్ల వద్ద స్క్రీన్లు ఏర్పాట్లు చేస్తా రూ. ఒక్కొక్క క్లస్టర్ దగ్గర 500 మంది కార్యకర్తలు వీక్షించేలా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం తెలియజేశారు. 18,19,20 తేదీల్లో జరగాల్సిన మినీ మహానాడులు, 23,24 తేదీల్లోని పార్లమెంటు స్థాయి మహానాడు రద్దు చేశారు

పొదుపు చర్యల్లో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ స్వాగతించాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.

## 50% రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు

**అర్ధవీడు, మే 16 (జన సముద్రం న్యూస్)**

ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం రాయితీతో అందిస్తున్నట్లు ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి జి. శివగంగ ప్రసాద్ తెలిపారు.

జిలుగులు విత్తనాల కేజీ పూర్తి ధర రూ.160 కాగా రైతులు రూ.80 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. పిల్లిపెసలు పూర్తి ధర రూ.154 ఉండగా రైతు వాటా రూ.77, జనుములు పూర్తి ధర రూ.196 కాగా రైతులు రూ.98 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. విత్తనాలు పొందదలచిన రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి పొలం పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ,మే16**

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించుట జరిగినది...

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ప్రగడవరం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిరైన శ్రీమతి కామేశ్వరి హాజరు అగుట జరిగింది..

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గురించి తెలియజేసి అదే విధంగా ఈ కార్యక్రమం అమలు పరచుటకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతలపూడి మండలం డిప్యూటీ ఎంపీడీవో , ప్రగడవరం గ్రామపంచాయతీ కార్యదర్శి. అప్పారావు, ఎక్స్ ఎన్ పి టి సి రాజారెడ్డి, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు.. కోసన. చంద్రబాబు, బుద్దాల. నాగవర్ధన్ గ్రామపంచాయతి కూటమి ముఖ్య నాయకులు మరియు పారిశుధ్య సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది...

## నీటి నిల్వ ఉన్న డ్రమ్ము లో పడి మూడేళ్ల చిన్నారి మృతి

**నెల్లూరు, మే 16, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

అభం శుభం తెలియని గిరిజన చిన్నారి నీరు నిల్వ ఉన్న డ్రమ్ము లో ప్రమాదవశాత్తు పడి ప్రాణాలు విడిచిన ప్రమాద సంఘటన శనివారం దొరవారి సత్రం మండలంలోని, గొల్లపాలెం గిరిజన కాలనీలో జరిగింది.

వివరాల మేరకు గొల్లపాలెం గిరిజన కాలనీకి చెందిన తిరుమల శెట్టి. శివ, మారెమ్మకు ఇద్దరు పిల్లలు

కుమార్తెకు ఆరేళ్లు, మూడేళ్ల కుమారుడు శనివారం ఉదయం ఆవరణంలోనే ఆడుకుంటూ నీరు నిల్వ ఉంచిన డ్రమ్ము లాంటి పాత్రలోకి తల క్రింద మునిగి

కాళ్లు పైకి రావడంతో చిన్నారి మృతి చెందాడు. తల్లిదండ్రులు మాత్రం బిడ్డను గమనించకుండా ఆటలాడుకుంటుంటాడని అదమరిచి కొంత సమయానికి వెతకడంతో అప్పటికే మృతి చెందాడు. కొన ఊపిరి ఉందని ఆశపడి ప్రాథమిక వైద్యానికి ప్రయత్నించారు. తలనీట మునగడంతో కొన్ని నిమిషాలకి ప్రాణాలు



విడిచాడు. బిడ్డ కళ్ళ ఎదుటే

కొంత సమయానికే విగత జీవితం కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరు మునీరుగా విలపించారు. కన్న కొడుకును కాపాడుకోలేక పోయామని రోదన చెందారు. ఈ సంఘటనతో గిరిజన కాలనీలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే నాయకర్ ప్రోత్సాహం










**నరసాపురం మే 16 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

2025-2026 విద్యా సంవత్సరానికి గాను నరసాపురం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అభినందన సభను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన టాప్-3 విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా మొబైల్ ట్యాబ్లెట్లు బహుకరించి అభినందించారు. అలాగే 530 కు పైగా మార్కులు సాధించిన సుమారు 120 మంది విద్యార్థులకు పుస్తకాలు మరియు మెమెంటోలు అందజేసి సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభలో ఎక్కడా తగ్గిపోరని, సరైన ప్రోత్సాహం అందితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ సుధాకర్ రావు , మొగల్తూరు మరియు నరసాపురం మండలాల ఎంఈఓలు మరియు ఎంపీడీవోలు, మొగల్తూరు ఎంఆర్ఓతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ వలవల నాని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ గుబ్బల మార్రాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వాతాడి కనకరాజు నరసాపురం నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వక్ఫ్ బోర్డు కేవలం ఆస్తుల పరిరక్షణే కాదు

- పేద బిడ్డల విద్య ఉపాధి బాధ్యతలు తీసుకుంటుంది.
- కేవలం 7 రోజుల్లో 7392 మంది దరఖాస్తు చేసుకున్నారు.
- అందులో 56 శాతం మంది మహిళలే.
- రాష్ట్రవ్యాప్తంగా 27 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నాం.
- పరీక్ష నిర్వహణకు 360 మంది ఇన్విజిలేటర్లను నియమించాం.
- ఎంపీసీ కి 70 శాతం మంది బైపీసీ కి 30 శాతం మంది దరఖాస్తు చేసుకున్నారు.
- అదే నిష్పత్తి లో సీట్లు కేటాయిస్తాం.
- భారతదేశ చరిత్ర లో ఎన్నడు లేని విధంగా దీనిని అమలుచేస్తున్నాం.
- షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్.

**నెల్లూరు, మే 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలోని హరనాథ పురంలో గల ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ట్యాలెంట్ టెస్ట్ యొక్క హాల్ టికెట్ లను విడుదల చేశారు. అనంతరం హాల్ టికెట్ లను విద్యార్థులకు అందచేశారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చరిత్ర సృష్టించిందని అన్నారు. వక్ఫ్ బోర్డు కేవలం ఆస్తులు పరిరక్షించడమే కాదని, పేద బిడ్డల విద్య ఉపాధి బాధ్యతలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ వక్ఫ్ బోర్డ్ తాలీం ఏ హునర్ వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ద్వారా 250 మంది విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్య అందించనున్నామని తెలిపారు. ఈ ఒక కార్యక్రమమే కాదని, ఒక ఎడ్యుకేషన్ మిషన్ ద్వారా అనేక విద్యా కార్యక్రమాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య జీవితానికి మలుపు అని అందుకే ఇంటర్మీడియట్లో ఉన్నత విద్య అందించాలని ముందుకు వచ్చామని అన్నారు. ప్రస్తుత కాంపిటీటివ్ పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్య తప్పనిసరి అని అన్నారు. కేవలం ఏడు రోజుల వ్యవధిలో 7392 మంది దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న వారందరూ ప్రతిభావంతులేనని అన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అనే ఆలోచనతో ముందుకు వచ్చామని, భవిష్యత్తులో మరింత ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అమ్మాయిని ప్రోత్సహించాలని 33% రిజర్వేషన్ కల్పించామని, అయితే 55% మహిళలే అప్లై చేసుకున్నారని అన్నారు. ఆడపిల్లలు స్వతహాగా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. బైపిసి కి 30 శాతం మంది ఎంపీసీ కి 70 శాతం మంది అప్లై చేసుకున్నారని, అదే నిష్పత్తితో సీట్లు కేటాయిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు ఫరూక్ లోకేష్ ల ఆశీర్వాదాల వల్లే కార్యక్రమం ఇంత సాఫీగా జరుగుతుందని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చేస్తున్నామని



అన్నారు ఇది కేవలం పేద మధ్యతరగతి వారికి మాత్రమే పెట్టామని అన్నారు. అనంతపురం లో ఒకటి, గుంటూరు లో ఏడు, కడప లో మూడు, కర్నూలు లో రెండు, నంద్యాలలో రెండు, నెల్లూరులో మూడు, రాజమండ్రిలో రెండు, తిరుపతిలో రెండు, విజయవాడలో మూడు, విశాఖలో రెండు చొప్పున మొత్తం27సెంటర్లలో పరీక్ష నిర్వహించబోతున్నామని తెలిపారు. 17వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నామని, పరీక్ష నిర్వహణ కోసం 360 మంది ఇన్విజిలేటర్ లను నియమించామని, పరీక్ష నిర్వహణ చాలా పారదర్శకంగా ఉంటుందని పరీక్ష విధివిధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ భయపడకుండా ధైర్యంగా ఎగ్జామ్ రాయాలని మీరందరూ కచ్చితంగా ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. మెరిట్ సాధించిన విద్యార్థులను రెండు సంవత్సరాలు మా చేతికి ఇస్తే సైనికుల్లా తయారు చేస్తామని, వారిని ప్రోత్సహిస్తే ఆకాశమే హద్దుగా ఎదుగుతారని అన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలి









- ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల
- స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, కమిషనర్ నందన్

**నెల్లూరు, మే 16: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల పిలుపునిచ్చారు.

శనివారం ఉదయం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి గ్రౌండ్ వద్ద ప్లాస్టిక్ నిషేధం పై నిర్వహించిన అవగాహన ర్యాలీని మున్సిపల్ కమిషనర్ నందన్ తో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల ప్రారంభించారు.

వి.ఆర్.సి గ్రౌండ్ నుంచి గాంధీ బొమ్మ సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. "ప్లాస్టిక్‌ను అరికట్టాలి", "పర్యావరణాన్ని కాపాడాలి" వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్‌గా "ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్"ను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ థీమ్ లక్ష్యంగా చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు సంభవిస్తున్నాయని, భవిష్యత్తులో ఇది పెను ప్రమాదాలకు దారితీసే అవకాశం

ఉందన్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ప్లాస్టిక్ ఒక కారణమవుతోందని తెలిపారు. ప్రజలందరూ ప్లాస్టిక్ నివారణలో భాగస్వాములై, ఇరుగుపొరుగు వారికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని, ప్లాస్టిక్ విక్రయించే దుకాణాలు, తయారీ సంస్థలపై నిరంతర దాడులు నిర్వహిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలను సీజ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్న కమిషనర్, ప్రజలు క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణను ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి, పరిశుభ్రమైన పర్యావరణహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

అనంతరం స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అందరికీ క్లాత్ సంచులను పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, వి ఆర్ సి వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఈసి సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి

**నెల్లూరు, మే 16 జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

వాకాడు మండలంలోని కల్లూరు కొత్తపాలెం గ్రామంలో టీడీపీ ముఖ్య నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త దువ్వూరు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తిచేసుకున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ పుణ్యకార్యానికి ఆయన ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా వైసీపీ నేత, అల్లంపాడుకు చెందిన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి హాజరై కన్నుల పండుగ చేశారు.

పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో లక్షలు వెచ్చించి ఆలయాన్ని నిర్మించిన దువ్వూరు జనార్దన్ రెడ్డిని అభినందిస్తూ పూజా కార్యక్రమానికి తన కుటుంబాన్ని ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ ప్రజల చిరకాల కోరిక



నెరవేర్చడం జనార్దన్ రెడ్డి అదృష్టం అని, స్వామివారి కృప ఆయన కుటుంబంపైనా, మనందరిపైనా ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణం పూర్తయి, వేలాది మంది భక్తుల సమక్షంలో పూజలు జరగడంతో జనార్దన్ రెడ్డి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఆయన సేవా నిరతిని గ్రామస్తులు, భక్తులు కొనియాడారు.

అలాగే వాకాడు మండలం టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి పూజా కార్యక్రమానికి హాజరై భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. పార్టీలకు అతీతంగా పేర్నాటి, సన్నారెడ్డి, దువ్వూరు నేతలు ఒకే వేదికపై దైవ సన్నిధిలో మాట్లాడుకుంటూ కనిపించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఉదయం నుంచి జరిగిన ప్రత్యేక పూజలు, హోమాల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దువ్వూరు జనార్దన్ రెడ్డి స్వయంగా అందరినీ పలకరిస్తూ, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# చింతలపూడి స్టేషన్ అధికారులు సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ



**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే16**

ఏలూరు శ్రీ కె.వి.ఎన్. ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, ఏలూరు జిల్లా ఏ. ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించబడింది.
పరిసరాల పరిశుభ్రత, స్టేషన్ ఆవరణలో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్ లను, కవర్ లను ఏరివేసి పరిశుభ్రం చేయడం జరిగింది. అలాగే చెత్తను శుభ్రం చేసినారు, మొక్కలు నాటినారు,మానవ హారం చేసినారు,బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా కృషి చేయాలని అధికారులు ప్రతిజ్ఞ చేశారు

అలాగే ఈరోజు చింతలపూడి నగర పంచాయతీ APSRTC కొత్త బస్ స్టాండ్ ఆవరణలో గల ప్రజలకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుదాం.

అలాగే ఈరోజు చింతలపూడి మండలంలో గల పలు మద్యం దుకాణలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏపీ సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరపాలని నౌకరనామాదారులకు తగు సూచనలు జారీ చేసినారు.

ఈ కార్యక్రమాలలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ మరియు జె. జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి.ఐ. శ్రీ పి. అశోక్ తెలిపారు

# ఒంటిమిట్టలో జాతీయ డెంగ్యూ దినోత్సవం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 16:**

ఒంటిమిట్ట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు భావన రెడ్డి అరుణ జ్యోతి మరియు సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం గురించి మండల గ్రామ ప్రజలకు ఆరోగ్య బోధన చేయడం జరిగినది. ఆస్పత్రి నుండి ర్యాలీ అనంతరం కోదండ రామాలయం వెనుకల మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈరోజు జాతీయ డెంగ్యూ దినోత్సవం కనుక డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని ప్రాణాంతకరమైనదని కనుక ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని ఇండ్ల చుట్టూ మురికి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించడం జరిగినది ఈ డెంగ్యూ దోమ శుభ్రమైన నీటిలో అభివృద్ధి చెందుతుందని కనుక ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి ఇంటిలోని నీటినంత పారద్రోసి కొత్తగా నీరు నింపుకోవడం వల్ల ఈ దోమలు అభివృద్ధి చెందకుండా అవి మనల్ని కుట్టకుండా ఉంటాయని అక్కడికి గ్రామ ప్రజలకు వివరించడం జరిగినది మరియు గ్రామ ప్రజల చేత డెంగ్యూ నివారణ ర్యాలీ మరియు ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటసుబ్బమ్మ సూపర్వైజర్ సుజాత హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# సీఎం పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల, డాక్టర్ అజిత వేజెండ్ల తో పరిశీలన



**నెల్లూరు, మే 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**


ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట పర్యటనకు ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి.
శనివారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ఈనెల 19న సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్లతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.
సీఎం హెలికాప్టర్ ల్యాండింగ్ హెలిపాడ్ ప్రాంతం, బహిరంగ సభ ప్రదేశం, సీటింగ్ ఏర్పాట్లు, కాన్వాయ్ రాకపోకలు, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు తగిన సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19న కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించే "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ఇక్కడ నుంచి మత్స్యకారుల బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం నగదును జమ చేస్తారని చెప్పారు.
ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సౌజన్య, ఫిషరీస్ జెడి డాక్టర్ శాంతి, కావలి ఆర్డీవో ఎలీషా, జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, విద్యుత్ శాఖ ఎస్ఈ రాఘవేంద్రన్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## ఈఎన్‌సీ గాయత్రికి వినతి.. త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ మే 16:**

ఒంటిమిట్ట కోదండ రామస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున ఈఎన్‌సీ గాయత్రి దంపతులు శ్రీ సీతారాముల వారికి తొలి దర్శనం చేసుకుని ప్రత్యేక అభిషేక సేవల్లో పాల్గొన్నారు. రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు ఆదేశాను సారము స్థానిక నాయకులు వీరికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలంలోని తాగునీటి సమస్యలపై స్థానిక నాయకులు, అధికారులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.
ఒంటిమిట్ట మండలంలో మూడు ప్రధాన తాగునీటి పథకాలు ఉన్నాయని, అందులో రెండు పెన్నా నది ఆధారంగా, మరోటి చెయ్యేరు ఆధారంగా నడుస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం రెండు స్కీములు పనిచేస్తుండగా, జగన్ ప్రభుత్వ కాలం ప్రారంభమైనప్పటి నుంచి పెన్నా నది నుంచి ఒంటిమిట్టకు నీరు సరఫరా చేసే స్కీమ్‌కు సంబంధించిన బావులు మునిగిపోవడంతో నీటి సరఫరా పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు.
దీంతో గంగపేరూరు, చిన్నకొత్తపల్లి, పెద్దకొత్తపల్లి, చెంచుగారిపల్లి, ఒంటిమిట్ట, రామ్‌నగర్, విద్యానగర్, పెన్నానగర్, మలకాటిపల్లి, సాలాబాద్, రాచపల్లి, నందానగర్,సీతాపురం, రాచకుడిపల్లి, ఇబ్రహీంపేట, వెంకటాయపల్లి తదితర గ్రామాలతో పాటు ఎస్సీ కాలనీలలో దాదాపు 20 గ్రామాలకు తీవ్రమైన మంచినీటి సమస్య నెలకొన్నట్లు తెలిపారు.
ఈ సమస్య పరిష్కారానికి రూ.2 కోట్లతో టెండర్లు పిలిచినట్లు పేర్కొంటూ, ఒంటిమిట్ట శ్రీరామాలయం రాష్ట్ర స్థాయి ఉత్సవాలకు కేంద్రంగా ఉండటంతో పరిసర గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఈఎన్‌సీ గాయత్రిని కోరారు.
దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఒంటిమిట్టను ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలని చేసిన విజ్ఞప్తిపైనా అనుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సీఈ నాయక్, ఎస్ఈ ఏడుకొండలు, డీఈ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఈలు దివ్య, మాధవి పాల్గొన్నారు. జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, లక్ష్మీనరసయ్య, కాంట్రాక్టర్ రాజారెడ్డి తదితరులు హాజరయ్యారు.
పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లినట్లు, తమ ఇన్‌చార్జి జగన్మోహన్‌రాజు ఆదేశాల మేరకు సమస్య పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నామని నాయకులు తెలిపారు.






# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండల, గ్రామ కమిటీల నియామకం,

## భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ మే 16,2026:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల, గ్రామ కమిటీల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొడేటి రవి, అన్నారు, శనివారం రోజున



భీమారం మండల కేంద్రంలోని ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు, పదవుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలించి , నాయకులకు పదవులు అప్పజెప్పి పోతున్నట్టు తెలిపారు, కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహంకాళి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త సత్తిరెడ్డి, పున్నం చందు, శ్రీనివాస్, భూక్య లక్ష్మణ్, మహేశ్వర్ రెడ్డి, కొండ చందు, సర్పంచులు మల్లేష్, కొమురయ్య, సమ్మయ్య, పాల్గొన్నారు

# పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

## - డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, మే 16 (జన సముద్రం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి ప్రతి నాయకుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి పిలుపునిచ్చారు.
శనివారం మార్కాపురంలోని తన కార్యాలయంలో తర్లుపాడుమండల మైనార్టీ సెల్ చైర్మన్‌గా తుమ్మలచెరువు గ్రామానికి చెందిన సయ్యద్ రహమతుల్లాను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మైనార్టీల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంత సమస్యలపై పోరాడుతూ ప్రజా గొంతుకగా నిలవాలని, తద్వారా పార్టీ సామాన్య ప్రజలకు మరింత చేరువవుతుందని పేర్కొన్నారు.
అనంతరం సయ్యద్ రహమతుల్లా మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలికి కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.



# ఉష్ణోగ్రతలు గత సంవత్సరం కంటే ఉష్ణోగ్రతలు అధికంగానమోదయ్యే అవకాశం ఉంది

## జాగ్రత్తలు పాటించండి కలెక్టరు హిమాన్ను శుక్ల

**నెల్లూరు, మే 16, జిల్లా ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఏపీఎస్ఎంఏ సూచనల ప్రకారము, ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్రతలు గత సంవత్సరాల కంటే అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని తెలియజేయబడింది. ఈ నేపథ్యంలో ప్రజలను వడదెబ్బల ప్రభావం నుండి రక్షించేందుకు "హీట్ వేవ్స్ యాక్షన్ ప్లాన్- 2026" అమలు చేయాలని శ్రీయుత జిల్లా కలెక్టరు సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు.
కావున, జిల్లాలోని షాపులు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, నిర్మాణ సంస్థల యాజమాన్యాలు క్రింది జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించవలసిందిగా జిల్లా కలెక్టరు ఆదేశించడమైనది.
కార్మికులకు తగినంత చల్లని తాగునీరు అందుబాటులో ఉంచి, తరచుగా నీరు తాగాలని సూచించాలి.
కార్మికులు నేరుగా ఎండలో ఎక్కువసేపు పనిచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
పని ప్రదేశాల్లో నీడ కలిగిన విశ్రాంతి ప్రాంతాలు లేదా తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయాలి.
మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ పనులను తగ్గించి, పనివేళలను ఉదయం లేదా సాయంత్రం సమయాలకు మార్చాలి.
కఠినమైన శారీరక శ్రమ పనులను ఎండ ఎక్కువగా ఉండే సమయంలో కాకుండా చల్లని సమయంలో చేయించాలి.
బహిరంగ పనుల సమయంలో ప్రతి గంటకు కనీసం 10 నిమిషాల విరామం కల్పించాలి.
పనిస్థలాల్లో ఐస్ ప్యాక్స్, ఓ ఆర్ ఎస్ అత్యవసర మందులు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు అందుబాటులో ఉంచాలి.
హీట్ స్ట్రెస్కు సంబంధించిన అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలి.
గర్భిణీ స్త్రీలు, అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులు వేడి వాతావరణంలో పనిచేసే ముందు వైద్యుల సలహాలు తీసుకొన్న తరువాత పనిచేయించాలి.
వాతావరణ సమాచారం కోసం రేడియో, టీవీ, పత్రికలను గమనిస్తూ, భారత వాతావరణ శాఖ (IMD) (website at https:/mausam.imd.gov.in/.)
ఉద్యోగులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పని ప్రదేశాల్లో ఉష్ణోగ్రత మరియు వాతావరణ హెచ్చరికల ప్రదర్శన ఏర్పాటు చేయాలి.
హిమాంషు శుక్లా, ఐ.ఏ.యస్. అధికారులను ఆదేశించారు

# సురక్షిత మంచినీటి సరఫరా లేక కలుషిత మంచినీరు సరఫరా



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి16**

నగర పంచాయతీ పరిధిలో మెదకవిధికి నగర పంచాయతీ ద్వారా సరఫరగుతున్న సురక్షిత మంచినీటి త్రాగునీరు కలుషిత మంచినీరుగా గత ఏడు రోజుల నుండి మారింది. బురదతో కూడిన త్రాగునీరు గత ఏడు రోజుల నుండి మెరక వీధి ప్రాంత సరఫరా అగుతుందని సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఎస్.సూర్య కుమార్, కె. అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీరు త్రాగుట వలన మెరకు వీధి ప్రాంతంలోని ప్రజలు అనేక రోగాలు బారిన పడటమే కాకుండా, అనేక వైరల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తక్షణమే నగర పంచాయతీ అధికారులు సరఫరా అవుతున్న కలుషిత నీరును పైప్ లైన్ లో ఎక్కడ కలుషితం అవుతుందో గుర్తించి నగర పంచాయతీ అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టాలని లేనిచో ఈ ప్రాంత ప్రజలు అనేక వ్యాధులతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. పైపులైన్లు డ్రైనేజీలు వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వలన ఈ కలుషితమైన నీరు మంచినీరుతో కలిసి వస్తుందని ఎక్కడ పైపులు లీక్ అవుతున్నాయో తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని చింతలపూడి మండల సిఐటియు నాయకులు నత్తా వెంకటేశ్వరరావు అన్నారు. చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామంలో గంగిరెడ్ల కాలనీలో గత పది రోజుల నుండి మంచినీరు లేక ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నగర పంచాయతీ కమిషనర్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మే 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం భీమవరం వాస్తవ్యులు నమ్మి కొండల రాజ కుటుంబ సభ్యులు రూ.1,01,116/- విరాళాన్ని అన్నదాన కార్యాలయంలో జమ చేశారు.
దేవస్థానం అధికారి చిలకపాటి వెంకట కోదండ రామచార్యులు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను,నిత్యాన్నదానబ్రాండ్‌పత్రాన్ని అందజేశారు.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత..

## హెచ్ డి ఎస్ మెంబర్లు రమేష్,భారతి



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే16**

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంభం రమేష్,భారతి లు అన్నారు .శనివారం రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారూ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలని,పర్యావరణ పరిరక్షణ కు పాటు పాటుపడాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,స్థానిక ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ నాయకత్వంలో చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.విజయలక్ష్మి,ఆర్ ఎం వో డా.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ప్రతి కూరగాయలు షాపు వద్ద ధరలు పట్టిక తప్పనిసరి

**భీమడోలు జనసముద్రం న్యూస్ ప్రతినిధి మే 16**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాల పై భీమడోలు ఇన్స్పెక్టర్ కృష్ణ భీమడోలు ప్రజల సౌకర్యార్థం మరియు మార్కెట్ క్రమబద్ధీకరణ కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో మార్కెట్ లో పార దర్శకత ప్రజల భద్రతే లక్ష్యం వ్యాపారులతో భీమడోలు సీఐ సమావేశం ను నిర్వహించినారు




భీమడోలు కూరగాయల మార్కెట్ వ్యాపారులతో సర్కిల్ఇన్స్పెక్టర్P.కృష్ణప్రత్యేకంగాసమావేశమయ్యారు. మార్కెట్కు వచ్చే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే శాంతి భద్రతల పరి రక్షణ కోసం వ్యాపారు లకు పలు కీలక ఆదేశాలు మరియు సూచనలు జారీ చేశారు.

ధరల పట్టిక ప్రదర్శన మార్కెట్లో పారదర్శకతను పెంపొందించడానికి ప్రతి వ్యాపారి ఏ రోజు కారోజు కూరగాయల ధరలను స్పష్టంగా కనిపించేలా బోర్డులపై ప్రదర్శించాలి, మార్కెట్ నిర్ణయించిన ధరల ప్రకారమే అమ్మకాలు సాగాలని, వినియోగ దారులను ధరల విషయంలో మోసం చేయకూడదని స్పష్టం చేశారు.

మార్కెట్కు వచ్చే ప్రజలతో వ్యాపారులు ఎల్లప్పుడూ సౌమ్యం గా, మర్యాదగా ప్రవర్తించాలి. జవాబుదారీతనంతో వ్యాపారాలు సాగించాలని, విని యోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కూరగాయల దుకాణాల విస్తరణ వల్ల ప్రధాన రహదారులపై రాకపోకలకు ఎటు వంటి అంతరాయం కలగకూడదు.రోడ్డును ఆక్రమించి దుకాణాలు పెట్టడం గానీ, షాపుల ముందు వాహనాలను ఇష్టానుసారంగా నిలిపి ట్రాఫిక్కు ఇబ్బంది కలి గించడం గానీ చేయ రాదు.

ప్రస్తుతం కూరగాయల మార్కెట్లలో కూడా ఆన్లైన్/డిజిటల్పేమెంట్స్ఎక్కువగావాడుతున్నందున, వ్యాపారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

వ్యాపారాల పేరుతో వచ్చే అపరిచిత ఫోన్ కాల్స్ నమ్మి ఓటిపి లు షేర్ చేయడం గానీ, గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయడం గానీ చేయకూడదని సీఐ ముఖ్యంగా హెచ్చరించారు.

మార్కెట్ వ్యాపారు లందరూ ఈ నిబం ధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు, ప్రజలకు సహకరిం చాలి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి అని సీఐ పి. కృష్ణ స్పష్టం చేశారు.

# ఆకాశవాణి అలనాటి మధుర భావ గీతాలు

- ఆహూతుల సమక్షం లో విరబూసిన సంగీత స్వరాలు
- 90 వసంతాల జాతీయోత్సవాల్లో వెల్లి విరిసిన రసతంత్రులు
- ఏసీ చాలక విసుగు చెందినా ప్రేక్షకులు




**విశాఖపట్నం, మే 17.**

ప్రసారభారతి ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం శుక్రవారం సాయంత్రం కళాభారతి ప్రాంగణంలో నిర్వహించిన అలనాటి మధుర గీతాలు ఆద్యంతం మాధుర్యాన్ని పంచాయి. డా.ద్వారం వికెజి త్యాగరాజ్ సంగీత నిర్వహణలో 90 వసంతాల ఆకాశవాణి జాతీయోత్సవాల్లో భాగంగా ఏర్పాటైన అలనాటి మధుర భావ గీతాలు మధురానుభూతిని పంచాయి. వందేమాతరం గీతంతో ప్రారంభమైన కార్యక్రమంలో అదిగదిగో అదే అదే..( కృష్ణ శాస్త్రి ), వెన్నెలేమో పంపింది.. (ఇంద్రగంటి శ్రీకాంత శర్మ గీతం) ను పవన్ కుమార్ చరణ్, సురభి శ్రావణి పాడారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.హర్షలత మాట్లాడుతూ ఆకాశవాణి ప్రస్థానాన్ని వివరించారు. విజ్ఞానం వినోదంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సేవలందిస్తోం దన్నారు. ఎఫ్ఎం ప్రారంభం తరువాత ప్రాచుర్యంలోకి వచ్చి ఎన్నో సేవలతో ముందుకు వెళుతున్నా మన్నారు. ప్రధాని మోదీ ఆకాశవాణిలో మనసులో మాటగా ప్రజలకు చేరువ చేస్తున్నా రన్నారు. డైరెక్టర్ ఇంజనీరింగ్ జె.కృష్ణారావు మాట్లాడుతూ రాజమండ్రి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నంలతో పాటు ఏజెన్సీ చింతపల్లి, విజయనగరం, సింహాచలం ప్రాంతాల నుండి కూడా నాణ్యమైన కార్యక్రమాలు ఎఫ్.ఎం ల ద్వారా త్వరలో అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. న్యూస్ ఆన్ ఎయిర్ ద్వారా కూడా మరింత సేవలను విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమ విభాగాధిపతి పివి రామ్ గోపాల్ మాట్లాడుతూ ఆలిండియా రేడియో గా ఉన్న వ్యవస్థ ఆకాశవాణిగా మారడంతో 1952లో తీసుకున్న నిర్ణయంతో లలిత సంగీతం ప్రారంభం అయ్యిందన్నారు. 1957 లో మొదలైన వివిధ భారతి కాలక్రమంలో చోటు చేసుకున్న మార్పులు వివరించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఆకాశవాణి అందరిదీ అన్నారు. ఆకాశవాణి 90 వసంతాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆనంద దాయక మన్నారు. ఆకాశవాణి అంటే నిబద్ధతకు మారు పేరు అన్న ఆయన ఎప్పటికీ ఆకాశవాణి సమయ పాలన నిర్ధిష్టమైన దన్నారు. ఇదే వేదికపై జీవీఎంసీ అదనపు కమిషనర్ నల్లనయ్య, ద్వారం త్యాగరాజు లను ఉచిత రీతిన సత్కరించారు. ఆకాశవాణి సీనియర్ అనౌన్సర్ రాంభట్ల నృసింహ శర్మ మాస్టర్ ఆఫ్ శర్మనీ గా వ్యవహరించిన కార్యక్రమంలో, సహాయ సంచాలకులు కె.ఇందిర, కార్యక్రమ నిర్వహణ అధికారులు సంఘమిత్ర, సుధాకర రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి తదితరులు సారధ్యం వహించారు.సినీ గీతాలు కూడా ఆలపిస్తారు అని ఆశ పడి వొచ్చిన ప్రేక్షకులు కొంత నిరుత్సాహపడ్డారు,,కళాభారతి లో ఏసీలు సరిగా పనిచేయాకపోవడం తో ప్రేక్షకులు కొంత వరకు విసుగు చెందారు,,

## చిన్న వెంకన్న క్షేత్రంలో నూతన అభివృద్ధి పనుల పరిశీలన.

## .అధికారులకు దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దిశానిర్దేశం.







**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం. హరి జవహర్లాల్ శనివారం ద్వారకాతిరుమల క్షేత్రాన్ని సందర్శించారు. స్వామివారి దర్శనానంతరం ఆయన ఈవో. వి త్రినాథ్ రావు కలిసి ఆలయంలో చేపట్టిన పలు నూతన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక సూచనలు చేశారు.క్షేత్రంలో నూతనంగా నిర్మించిన కట్టడాలను, ప్రారంభ దశలో ఉన్న అభివృద్ధి పనులను ఆయన సందర్శించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, భక్తుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక హంగులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అధికారులు వేసవికాలం దృష్టిలో ఉంచుకుని భక్తులకు వడ జావ పంపిణీ కార్యక్రమం ఆయనతో ప్రారంభించారు. అనంతరం క్యూ కాంప్లెక్స్లో వేచి ఉన్న భక్తులకు ఆయన స్వయంగా వడ జావ పంపిణీ చేశారు. అనంతరం స్వామివారి అన్నదానాన్ని సందర్శించి, భక్తులతో కలిసి మాట్లాడారు. అన్నప్రసాదం రుచి, నాణ్యత ఎలా ఉన్నాయి. అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల నుంచి సానుకూల స్పందన రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, వసతి వంటి అంశాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డివి. భాస్కరరావు, డీఈవో వై భద్రాజి,

ఏఈవోలు ఎం దుర్గారావు, ఐ .రమణ రాజు, కే. కిషోర్,జి.సుబ్రహ్మణ్యం,డిఈ టి. సూర్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ టి వరంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**పుల్లలచెరువు, మే17 ( జనసముద్రం న్యూస్)**

స్వచ్ఛభారత్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల టిడిపి కన్వీనర్ పోట్ల గోవిందు కోరారు. యర్రగొండపాలెం నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండలం లోని ఐటివరం గ్రామంలో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఐటివరం గ్రామంలో ప్రజలతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోట్ల గోవిందు మాట్లాడుతూ ఇళ్లతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం కూడా పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా సమాజమంతా శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ పడేయడం వలన దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు సంక్రమిస్తాయని, తడి, పొడి చెత్తలను వేరు చేసి చెత్త డబ్బాలలో వేయాలన్నారు. వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మల విసర్జన బయట చేయకుండా ఇళ్లలో టాయ్లెట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రజలందరూ ఇంటితో పాటు పరిసరాలను, సైడు కాలువలు, మురుగు కాలువలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించి ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చున్నారు. రోజూ క్లాప్ మిత్రులకు తడి చెత్త, పొడి చెత్త అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగయ్య, ఎంపీడీఓ ఎం మరియదాసు, వి బి జి రాంజి ఏ పి ఓ మోషే , డిప్యూటీ ఎంపీడీఓ హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు గద్దె మల్లయ్య, ఎస్ రాముడు, శ్యామ్, మరియు ఉపాధి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నీటి నిలువ సామర్థ్యం పెరిగే పనులు చేపట్టాలి

**పుల్లలచెరువు, మే 17 (జనసముద్రం న్యూస్).**

అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీటి నిలువ సామర్థ్యం పెరిగే పనులను చేపట్టాలని మండల టీడిపి కన్వీనర్ పోట్ల గోవిందు కోరారు. మండలంలోని ఐటివరం గ్రామంలో శనివారం నాడు జలదార -- జలహారతి కార్యక్రమం లో భాగంగా కొత్తచెరువు లో ఉపాధి కూలీలతో పాల్గొని ఆయన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోట్ల గోవిందు మాట్లాడుతూ




పుల్లలచెరువు మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ప్రజలు వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలకు పశుసంపద కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నీటి నిలువ సామర్థ్యం పెరిగే పనులను చేపట్టినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. తద్వారా త్రాగు సాగునీటి సమస్యలు పరిష్కారమై ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం మరియదాసు, వి బి జి రాంజి ఏ పి ఓ పి మోషే, గద్దె మల్లయ్య, మాదినీడి బ్రహ్మయ్య, సురాబత్తుని వెంకటేశ్వర్లు, ఎస్ సుబ్బారాయుడు, ఎస్ రాముడు, కార్లకుంట వెంకటేశ్వర్లు, శ్యామ్, మరియు ఉపాధి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే16**

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించుట జరిగినది...

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ప్రగడవరం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిరైన శ్రీమతి కామేశ్వరి హాజరు అగుట జరిగింది..

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గురించి తెలియజేసి అదే విధంగా ఈ కార్యక్రమం అమలు పరచుటకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతలపూడి మండలం డిప్యూటీ ఎంపీడీవో , ప్రగడవరం గ్రామపంచాయతీ కార్యదర్శి. అప్పారావు, ఎక్స్ ఎన్ పి టి సి రాజారెడ్డి, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు.. కోసన. చంద్రబాబు, బుద్దాల. నాగవర్ధన్ గ్రామపంచాయతి కూటమి ముఖ్య నాయకులు మరియు పారిశుధ్య సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది...

# వృద్ధ దంపతులకు రక్షణ కల్పించండి

**మొగల్తూరు మే 16 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

వృద్ధులైన మమ్ము మా చిన్న కుమారుడు దొంగ శ్రీను తరచూ కొడుతూ వేధిస్తూ నన్ను నా భార్య సుబ్బలక్ష్మిని మానసికంగా హింసిస్తున్నాడని ముత్యాలపల్లి గ్రామానికి చెందిన దొంగ వెంకట నరసయ్య దంపతులు ఆరోపించారు. తన కుమారుడు దొంగ శ్రీను మెకానిక్ గా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఉంటూ ఆస్తి కోసం మాతో గొడవ పడుతునాడన్నారు. నీకు ఇల్లు లేదు దారి లేదు నిన్ను కొడితే దిక్కు ఎవరు? నీకు ఏమైనా దమ్ముందా దమ్ముంటే ఎవరు నన్ను తెచ్చుకో అంటూ నాకు నా పార్టీ అండగా ఉంది అంటూ నాపై ఐదు సార్లు దాడి చేసి కొట్ట నీకు సంబంధం ఏమిటి అని ప్రశ్నించడంతో నరసాపురం ఆర్డీవో దాసి రాజు కు మొగల్తూరు పోలీసులకు ఇప్పటికే ఫిర్యాదు చేశానని అన్నారు. నేను అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతునాను అని తెలిపారు అనారోగ్యంతో బాధపడుతుంటే నా పెద్ద కుమారుడైన దొంగ ప్రసాద్ దంపతులు మాకు ఆసరాగా నిలుస్తున్నారని నా చిన్న కుమారుడు దొంగ శ్రీను ఆస్తి కోసం పాకులాట తప్ప వేరే ఉద్దేశం లేదని సదర ఆస్తి మొత్తం కాజేసేందుకు కుట్రపన్ని నాపైన నా భార్యపై పెద్ద కుమారుడు పై పోలీస్ అక్రమ కేసులు పెడుతూ నా సోదరులు వారి కుటుంబ సభ్యులు అతని మెకానిక్ షాప్ లో బంగారం నగదు లూటీ చేసి దొంగలించారంటూ తప్పుడు ఆరోపణలు చేసి దుష్ప్రచారం చేస్తున్నారని అతనికి గల తెలుగుదేశం పార్టీలో బీసీ సెల్ నరసాపురం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ఉంటూ రాజకీయ పలుకుబడి వాడుకుంటూ మా కుటుంబాన్ని రోడ్డుకు ఈడుస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధాప్యంలో ఉన్న మాకు మరియు మా చిన్న కుమారుడు నుంచి రక్షణ కల్పించాలని రుద్ద దంపతులు కోరుతున్నారు.

# గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం - బిజెపి పార్టీ కుకునూరు.

**కుక్కునూరు ది 16 మే 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

కుక్కునూరు మండల కేంద్రంలో సంజయ్ నగర్ కాలనీలో హిందూ యువత ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేసి ఉన్నారు. అట్టి ఆలయ నిర్మాణానికి కృషి చేసిన హిందూ యువకులను ప్రోత్సహించడానికి కుక్కునూరు మండల బిజెపి పార్టీ తరపున కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన వారిలో బిజెపి ధార్మిక సెల్ జిల్లా కోకన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, బిజెపి కుక్కునూరు మండల అధ్యక్షులు కె.వి.ఎన్ దొర, మండల మాజీ అధ్యక్షులు తూము వెంకన్న, సీనియర్ నాయకులు దుద్దుకూరి కృష్ణార్జున రావు, సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్త ముక్తేశ్వరరావు, బిజెపి పార్టీ కుకునూరు మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ వారు



బిజెపి పార్టీ కుక్కునూరు మండల కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి ప్రోత్సాహం ఉంటే మా యువత దైవకార్యాలు చేయటానికి ముందుంటుందని తెలియజేశారు. ఈ విధంగా యువత ముందుకు వచ్చి హిందుత్వ వ్యాప్తిలో భాగంగా ఇటువంటి ఆలయ నిర్మాణాలు చేయడం శుభ పరిణామం అని బిజెపి పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

## కోట నెమలిపురి లో డాక్టర్ ఆర్ శ్రీనివాస్



**( రాజుపాలెం)( జనసముద్రం )(నాయక్):**

మండలం కోట నెమలిపురి గ్రామంలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" మరియు ' సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై గ్రామ లో అవగాహన,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ , వైద్యాధికారి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు . "ప్లాస్టిక్ ను అరికట్టాలి -పర్యావరణాన్ని కాపాడాలి "అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఆసుపత్రి ఆవరణలో ఔషధ మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతయ్య వివి కోటేశ్వరరావు శ్రీనివాస్ రావు మార్తమ్మ మరియు ఎస్ లక్ష్మీనారాయణ ఫార్మసిస్ట్ మరియు విద్యార్థులు గ్రామ పెద్దలు సరోజిని మొదలవు వారు సిబ్బంది పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,మే,17,2026

## మండాది గ్రామంలో జరిగిన కార్డ్ సంస్థ బాలబాట కార్యక్రమం



**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, మే 16;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో కార్డ్ సంస్థ బాలబాట ఏసీఓ పేరుపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో దళితవాడలో పేద విద్యార్థులకు ప్రొవిజనప్యాకెట్ శనివారం అందజేయడం జరిగింది. బాలబాట చేసే కార్యక్రమాలు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్డ్ సంస్థ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరు అమర్నాథ్ మాట్లాడుతూ.. పదవ తరగతి చదువుకున్న విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుకునే పేద విద్యార్థులకు యువతీ యువకులకు కార్డ్స్ సంస్థ ద్వారా సమాజంలో ఆదివాసి పిల్లలకు గిరిజన పిల్లలకు ఎంతో తోడ్పడుతుందని చెప్పడం జరిగింది. పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ మోనాటరింగ్ కమిటీ సభ్యుడు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. కార్డు సంస్థ ద్వారా బాలబాట కార్యక్రమాలు పేద విద్యార్థులకు చదువు నేర్పించడంలో ముందుగా ఉంటుంది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదు, ఆరో తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు రాసిన యువతీ, యువకులకు కార్డు సంస్థ ద్వారా విద్యార్థులకు మంచి అవకాశాలు అందించడంలో ముందుగా ఉందని అన్నారు. దళిత బహుజన భీమసేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. ఈ సమాజంలో ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు కార్డు సంస్థ బాలబాట ద్వారా రంజని బాబు ఆధ్వర్యంలో వారు చేస్తున్న యొక్క సంస్థ పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని చదువు ద్వారా సమాజంలో ఎంతో ఉన్నతమైన విలువలు వస్తాయని ఈ సంస్థ అందిస్తున్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వెల్దుర్తి మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్లూరు యాకోబు మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో మంచి ఉన్నతమైన విలువలు ఉంటాయని ఎంత ఉన్నతమైనవి అని అన్నారు. కుక్కముడి యాకోబు జాన్, బాబు తదితరులు మాట్లాడారు..

## మహిళలపై అరాచకాలపై పోరాడాలి
## - డా. మంచా నాగ మల్లేశ్వరి





**బేస్తవారిపేట, మే 16 (జన సముద్రం న్యూస్)**
సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులు, అరాచకాలపై మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు డా. మంచా నాగ మల్లేశ్వరి పిలుపునిచ్చారు.
మాల మహానాడు జి. చెన్నయ్య వర్గం ఆధ్వర్యంలో బేస్తవారిపేట మండలంలో నిర్వహించిన పదవుల నియామక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బేస్తవారిపేట టౌన్ అధ్యక్షురాలిగా సత్తెనపల్లి స్వప్న, వైస్ ప్రెసిడెంట్‌గా దార్ల జ్యోతి, సెక్రటరీగా కల్వకురి సావిత్రి బాధ్యతలు స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు మంచా సాయి, గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షుడు దార్ల సూరిబాబు, కడప జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడుఅహరోను తదితర నాయకులు పాల్గొన్నారు.
డా. నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ఐక్యతతో తమ సమస్యలను ఎదుర్కొని హక్కుల సాధన కోసం కృషి చేయాలని సూచించారు.
నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళా నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## కొత్త సత్యనారాయణ జ్ఞాపకార్థం మహా అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం
## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో



**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, మే16;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో అన్నప్రసాద భోజనాలకు ఈ వారం దాతలుగా కీర్తిశేషులు కొత్త సత్యనారాయణ జ్ఞాపకార్థం అన్న ప్రసాద భోజనాలకు సహకరించిన వారు కొత్త హనుమాయమ్మ కుమారుడు కొత్త శ్రీనివాసరావు ధర్మపత్ని రజిని కుమార్తెలు ఆశ్రిత గ్రీష్మ, సత్య సౌమిక మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు, శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషి ఆకలి తీర్చటం గొప్ప సేవ కార్యక్రమాన్ని దీనికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, ఆతుకూరి. అంజిని, బళ్లారి పార్వతి, చింతల శారద, వుటుకూరి వాణి, సూరేధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, సూరే గీత, ఊటుకూరి వెంకాయమ్మ, కోట వరలక్ష్మి, సూరే నాగమణి, యక్కల. రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు
## గౌతమ్ రెడ్డి నేటి పర్యటన వివరాలు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మే 16;**
ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి నేడు ఉదయం 10 గంటలకు దుర్గి మండల కేంద్రంలో శ్రీ సాయిబాబా మందిర్ నందు పిఎస్ఆర్ ఆంజనేయులు మీనాక్షి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని, శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:30 నిమిషాలకు వెల్దుర్తి మండలం, యర్రబాలెం గ్రామం నందు జనసేన నాయకులు గోనుగుంట్ల మల్లయ్య కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారని మాచర్ల శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ,
## నివాళులు అర్పించిన చెన్నూర్ మాజీ
## ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 16:**
భీమారం మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ నరహరి సంతోషి రెడ్డి మృతి చెందడంతో, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, నల్లాల ఓదెలు శనివారం రోజున భీమారం గ్రామానికి విచ్చేసి మృతురాలి ఇంటి వద్ద మృతదేహానికి పూలదండ వేసి నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వర్చువల్ గా మహానాడు



- . సీఎం అడుగుజాడల్లో నడుద్దాం-
- మంగళగిరిలో హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు నిర్వహించబోతున్నాం.
- ఎన్టీఆర్ భవన్ నుండి వర్చువల్ గా మహానాడు.
- రాష్ట్ర అభివృద్ధే లక్ష్యం సిఎం నిర్ణయం.
- ప్రధాని మోదీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు.
- రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ల ద్వారా మహానాడు నిర్వహించుకోబోతున్నాం.
- మహానాడు ను తమ బాధ్యతగా బావించి కష్టపడ్డ నాయకులందరికీ ధన్యవాదాలు..
- రాబోవు రోజుల్లో సీఎం ను కోవూరుకు తీసుకువస్తాం..
- మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మే 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా పొదుపు చర్యలు చేపట్టాలి అనే ఒక్కో ఒక్క ఉద్దేశంతో ప్రధాని అడుగు జాడల్లో నడుస్తున్నటువంటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ముందుకు వచ్చారని,..మన రాష్ట్రం నుంచే పొదుపు ఉద్యమం మొదలు అవ్వాలి అనే ఆలోచన చాలా గొప్పదని కోవూరు శాసన సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు..శనివారం నెల్లూరు నగరం లోనిఎమ్మెల్యే కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం లో కాని రాష్ట్రం లో కాని సంక్షోభం ఏర్పడుతుందని ఆలోచన వస్తే ఆ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని కాపాడుకునే పరిస్థితి లో ప్రజల యొక్క సంక్షేమాన్ని కోరి, మొట్ట మొదటిగా స్పందించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడుడని,ఆ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు...ప్రస్తుత తరుణంలో దేశం లో జరుగుతున్న అనేక పరిస్థితులను రాబోయె సంక్షోభాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ ముందస్తు గా ప్రజా ప్రయోజనాల కోసం దేశ అభివృద్ధి కోసం తీసుకున్న ముందుస్తు పొదుపు చర్యలు చేయాలి అనే ఆలోచనా విధానం మన దేశానికి ఎంత గానో ఉపయోగం అన్నారు..మన రాష్ట్ర ఉపయోగాలను మన రాష్ట్ర అభివృదే లక్ష్యం గా పనిచేసే మన సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఎప్పుడు దేశానికి ఆదర్శం గా నిలవటం లో ముందుంటారు అని ఈ సందర్భంగాతెలియజేసారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం అనేక విషయాలని దృష్టిలో పెట్టుకొని పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వర్చువల్ గా చేయాలి అని నిర్ణయం తీసుకోవటం ముఖ్యమంత్రిదార్శనికతస్పష్టంగాతెలియజేస్తుందన్నారు. చెప్పడమే కాదు ఆచరించడం కూడా సీఎం గొప్పతనం అన్నారు..నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలో మహానాడు నిర్వహించాలి అని నిర్ణయం తీసుకున్న తర్వాత పసుపు పండుగ చేసే బాగ్యం మాకు దక్కినందుకు జిల్లా నాయకులు అందరం చాలా సంతోషించామన్నారు..ఐనప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సీఎం తీసుకున్న నిర్ణయాన్ని తాము అందరం పాటిస్తున్నామన్నారు.. పొదుపు చర్యలో భాగంగా మహానాడు ను హైబ్రిడ్ పద్ధతిలో పొదుపు మహానాడు గా జరపాలని మన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల మైన తాము అంతా ఏకీభవిస్తున్నామన్నారు ...నెల్లూరులో మూడు రోజులు నిర్వహించ తలపెట్టిన మహానాడు స్థానంలో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 27,28 తేదీల్లో మహానాడు హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించుకోబోతున్నామన్నారు.. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భవన్లో స్టేజ్ ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లష్టర్ల లలో స్క్రీన్ లు ఏర్పాటు చేసుకొని మహానాడు ను పొదుపు మహానాడు గా నిర్వహించుకోబోతున్నామన్నారు..ఎన్టీఆర్ భవన్ నుండి పొలిట్ బ్యూరో సభ్యులు అలాగే నియోజకవర్గం నుంచి ఆన్లైన్ విధానంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు మహానాడు కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు..తీర్మానాలతో,సహా ఇతర అన్ని అంశాల్లోనూ మహానాడు విధానాలను పాటిస్తూ నిర్వహించుకోబోతున్నామన్నారు..తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అందరూ అధిష్టానం సూచనల మేరకు మహానాడు లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు..
రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా లో మహానాడు నిర్వహించాలి అని చెప్పిన గత 15 రోజుల నుండి నెల్లూరు జిల్లా నాయకులు, కార్యకర్తలు కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తమ బాధ్యతగా బావించి నిరంతరం కష్టపడి పని చేసిన అందరికీ ప్రత్యేకమైనధన్యవాదాలుతెలుపుకుంటున్నామన్నారు.. మహానాడు నిర్వహణకు జాతీయ తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు యువనాయకులు నారా లోకేష్ ఎప్పుడు అవకాశం కల్పించిన మేము అందరం సంసిద్ధంగా ఉంటాము అని తెలియజేసుకుంటున్నామన్నారు.మహానాడు కోవూరులో నిర్వహించుకుంటున్నా మని నియోజక వర్గ ప్రజలు ఎంతో సంతోషించారన్నారు..రాబోవు రోజుల్లో సీఎం చంద్రబాబు నాయిడు ను కోవూరుకు తీసుకువస్తామన్నారు.. అదే విధంగా కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల ప్రతిభ







**నర్సాపురం మే 16 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
20252026 విద్యా సంవత్సరానికి గాను నరసాపురం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల అభినందన సభను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు హాజరై విద్యార్థులను అభినందించారు.
ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన టాప్-3 విద్యార్థులకు నాయకర్ మరియు రామరాజు ప్రత్యేకంగా మొబైల్ టాబ్లెట్లు బహుకరించి ప్రోత్సహించారు. అలాగే 530కు పైగా మార్కులు సాధించిన సుమారు 120 మంది విద్యార్థులకు పుస్తకాలు మరియు మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు.
అదేవిధంగానరసాపురంనియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రామరాజు మాట్లాడుతూ విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తివంతమైన సాధనం అని పేర్కొన్నారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, దానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సాహం అందించాలని సూచించారు. అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలవుతున్నాయని, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో విద్యా రంగం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్య, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతులు అందించడంలో కట్టుబడి పనిచేస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ సుధాకర్ రావు ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, యర్రంశెట్టి నాగేశ్వరావు, నాగిడి రాంబాబు, కొప్పిరెడ్డి నాగు, నాట్ర నరేష్, ఎండి మౌలాలి ఖాన్, కడిమి శ్రావణ్ కుమార్, కడిమి సంతోష్, మొగల్తూరు మరియు నరసాపురం మండలాల ఎంఈఓలు మరియు ఎంపీడీవోలు, మొగల్తూరు ఎంఆర్ఓతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డాక్టర్ జి.వి.కే మెమోరియల్ ట్రస్ట్ ఆస్తులను కాపాడండి.
## అరిగె. శ్రీనివాసరావు



**నెల్లూరు, మే 16, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో అరిగే శ్రీనివాసరావు డాక్టర్ జి విజయ్ కుమార్ మిత్ర బృందం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ. డాక్టర్ జి విజయ్ కుమార్ హత్యోదంతాన్ని వెలుగులోకి తెచ్చి హంతకులకు శిక్ష పడేలా చేయడంతో బాటు, నెల్లూరు హాస్పిటల్ ను ప్రజలకు అంకితం చేసే లక్ష్యంతో డాక్టర్ జి విజయ్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ గా మీరు ఏర్పడ్డారు అంతా బాగానే ఉంది ప్రస్తుతం మీరు చేస్తున్నది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. డాక్టర్ జి విజయ్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ ను ఏదో ఒక కార్పొరేట్ హాస్పిటల్ కు పే లీజుకి ఇవ్వాలని మీరు తాపత్రయ పడడం వెనక కారణం ఏమిటని, జీవీకే పేరును ప్రజల మనసులో స్థిరంగా ఉంచేందుకు ఏ రకంగా ఉపకరిస్తుందని, ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తారని మీరు చెప్పిన ఉపన్యాసాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. హాస్పిటల్ లీజుకిచ్చిన అక్కడి వైద్యులు, సిబ్బంది కుటుంబాలు వీధిన పడరా, ప్రస్తుతానికి ఒక మెట్టు దిగి అక్కడి వైద్యులకు లీజుకి ఇచ్చింది నిజం కాదా అని అడిగారు.మీరు చెప్పిన "కుటుంబ ఆరోగ్య కార్డు" పథకానికి తిలోకాలు ఇవ్వడం వాస్తవం కాదా, 100 రూపాయలకే సంవత్సరం పాటు ఆరు మంది ఉన్న పేద కుటుంబానికి ఉచిత కన్సల్టేషన్, పరీక్షలలో రాయితీ సదుపాయాన్ని లేకుండా ట్రస్ట్ సేవాస్ఫూర్తికి గండి కొట్టడమే కదా అన్నారు. 10 సంవత్సరాలుగా ఎప్పుడు వర్ధంతి సభకు రానివారు జీవీకే బ్రతికున్న చివరి రోజుల్లో ఎవరినైతే తాను వ్యతిరేకించారో వారు హాస్పిటల్ లో చేరి వర్ధంతి పేరుతో మీ అజెండాల కోసం ఫస్ట్ నిధులు మంచినీళ్లు మర్యాదగా ఖర్చు చేయడం ఎలా అర్థం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ ను లీజుకిచ్చే విషయం, పౌర సమాజం, ప్రజాసంఘాల ముందు ఎప్పుడైనా చర్చకు పెట్టారా, ఆసుపత్రిని మీ సొంత ఆస్తి లాగా భావించి నిర్ణయాలు తీసుకుంటున్నారు, నాడు మీరు చెప్పిందేమిటి నేడు చేస్తున్నది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. డాక్టర్ జి విజయ్ కుమార్ చనిపోక ముందు స్వయంగా ఒక వీలునామా తయారు చేయించి రిజిస్టర్ చేశారు. ఇది వాస్తవమే కదా అని, డాక్టర్ జి వి కే మన ముందు లేకపోయినా ఆ వీలునామాలో సాక్షి సంతకం చేసిన వ్యక్తి సజీవంగా ఉన్నాడు, ఆ వ్యక్తి ఎవరో మనందరికీ తెలుసు దొంగ వీలునామా సృష్టికర్తలు ఎవరు, ఒరిజినల్ వీలునామా ఒకటి ఉంది కదా డాక్టర్ జి వి కె చనిపోయాక ఒక తప్పుడు వీలునామా మీరు తయారు చేసిన సంగతి సత్యమే కదా, వీలునామా తయారీకి సంబంధించిన లోగుట్టు తెలిసిన వ్యక్తులు కూడా నేడు సజీవంగా ఉన్నారు. దొంగ వీలునామాతో డాక్టర్ జి వి కే ఆస్తులు, ఆసుపత్రి ఎవరికి చెందుతుందో ఏమవుతుందో, డాక్టర్ జి వి కే కోవూరు ఏరియాలో ఐదు ఎకరాల పొలంలోని తన తల్లి పేర రిజిస్టర్ చేశారని డాక్టర్ జీవీకే మిత్రులందరికీ తెలుసు, జీవీకే ను చంపి వేయగానే సదరు ఆస్తిని డాక్టర్ జీవీకే తల్లి వేణు కుమార్ (జీవీకే తమ్ముడు) పేరుతో రిజిస్టర్ చేయించారు, దీని మతలబు ఏమిటి, వేణు కుమార్ ని కూడగట్టుకునే క్రమంలో పొలం ఎరగా వేశారని లోకం కూడా కోడై కూస్తున్నది కాదనగలరా, అని అన్నారు. ఈరోజు మీ ట్రస్ట్ ఒక మోసపూరితమైన వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది. ఏ వీలునామ ఆధారంగా మీరు ట్రస్టుకు ఆస్తులు బదలాయించుకున్నారో, ఆ వీలునామా మోసపూరితం క్రమంగా లీజు పేరుతో మీ మీ వారసులు డాక్టర్లే కదా, ఆసుపత్రి వారి,స్వాధీనంలోకి పోయిన ఆశ్చర్యపడనక్కర్లేదు కదా, జీవీకే మిత్ర బృందం చెప్పదలచుకున్నది ఏమిటంటే మీరు తప్పు చేశారో, ఒప్పు చేశారో లోకం గమనిస్తూనే ఉంటుంది ఇప్పటికైనా "యూటర్న్" తీసుకొని మీరు మొదట్లో చెప్పినట్లు నడుచుకుంటే పౌర సమాజం మీకు అండగా ఉంటుంది లేదంటే మీ తేనె పూసిన కత్తి స్వభావం బయటపడుతుందనీ చరిత్రలో మీ ముసుగులు తొలగి చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు.

# కమిషనర్ ఆకస్మిక పర్యటన శానిటేషన్, ఫాగింగ్ పనులపై కఠిన ఆదేశాలు

**మల్కాజిగిరి జనసముద్రంన్యూస్,మే 17**

మల్కాజిగిరి ఐ.ఎన్. నగర్, మౌలాలీ రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో కమిషనర్ ఆకస్మిక పర్యటన శానిటేషన్, ఫాగింగ్ పనులపై కఠిన ఆదేశాలు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టి. వినయ్ కృష్ణారెడ్డి శనివారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఐ.ఎన్. నగర్ మరియు మౌలాలీ రైల్వే క్వార్టర్స్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య, ఫాగింగ్కార్యక్రమాలనుక్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని కమిషనర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా దోమలు, ఈగలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతపై అప్రమత్తంగా





ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మురుగు మరియు వర్షపు నీరు రహదారులపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారానే సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

శానిటేషన్ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించిన కమిషనర్, ప్రతి రోజు రోడ్ల శుభ్రత పనులు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో మల్కాజిగిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా , డీఈఈ ప్రశాంతి , శానిటేషన్ సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను పర్యవేక్షణ చేయాలి

**- సరిపడా వాహనాలు సమకూర్చి ధాన్యం తరలింపునకు ఇబ్బందులు లేకుండా చూడాలి**
**- ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 16**

రాజన్న సిరిసిల్ల ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ధాన్యం తరలింపు, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్డీఓ లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా, మార్కెటింగ్, మార్క్ ఫెడ్, కార్మిక శాఖ అధికారులు, అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు,



గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, హమాలీల సంఖ్యను డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు.

కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా, సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, సెలవు రోజుల్లో సైతం అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యలు పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని, తమ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు




# సీఎంఆర్ చెక్కుల పంపిణీ



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 16**

ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకున్న వారికి సిఎంఆర్ చెక్కులను ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు చేన్నీ బాబు మరియు ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది

1, పారి పెల్లి రజిత భర్త రాములు
గారికి 35000 వేలు
2, అల్లం రాజం తండ్రి వెంకటి
గారికి 42000 వేలు
3,శనిగరపు నరసవ్వ భర్త లక్ష్మి రాజం
గారికి 57000 వేలు
4,మహమ్మద్ నస్రీన్ భర్త అస్లాం
గారికి 22000 వేలు కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వారికి చెక్కులు అందించడం జరిగింది ఐదుగురికి మొత్తం కలిపి 1,56,500 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రపు రాములు గంట లక్ష్మి బుచ్చయ్య గౌడ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బి పేట రాజ్ కుమార్ పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నవాబ్ మిరియాల్ కార్ చందు గంట వెంకటేష్ గౌడ్ నంది కిషన్ లు ఉన్నారు

## ఆదివాసి సీనియర్ నేత

# పార్థివదేహానికి నివాళులర్పించిన పూర్వ శాసనసభ్యులు తాటి. వెంకటేశ్వర్లు.





**జనసముద్రం న్యూస్ మే 16 బ్యూరోచీప్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

దమ్మపేట మండల కేంద్రంలో ఆదివాసి సీనియర్ నాయకులు సోయం రామ్మూర్తి గారు గుండెపోటుతో స్వర్గస్తులవ్వగావారి నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన అశ్వారావుపేట,బూర్గంపహాడ్, మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత తాటి. వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం ,తెల్లం రామారావు ,వాడే వీరభద్రం



తదితరులు పాల్గొన్నారు..

# సైకిల్ పై ప్రయాణిస్తూ ఇందనం ఆదాపై అవగాహన పెంచుతున్న గడ్డం వెంకటేష్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ , మే 16**

మహబూబాబాద్ మే 15 ఇందనం ఆదా చేద్దాం భవిష్యత్ తరాలకు భరోసా ఇద్దాం అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ అనే యువ ప్రయివేట్ ఉద్యోగి తన రోజు వారి దినచర్య అయిన నెక్కొండ టూ కోమటిపల్లి, కోమటిపల్లి నుండి నెక్కొండ తన పెట్రోల్ వాహనాన్ని పక్కన పెట్టి సైకిల్ పై సవారి చేస్తూ "నీ దారి పూల దారి పోవొయి బాటసారి నీ ఆశలే ఫలించగా మోగించు విజయభేరి" అంటూ పాటలు పాడుతూ తన పనులు కొనసాగించుకోవడం పలువురిని ఆలోచింపజేస్తుంది పలువురిని అకర్శించింది.

ఈ సందర్బంగా గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అవసరం ఉన్నా లేకున్నా చిన్న చిన్న పనులకు వాహనాలపై తిరుగుతూ పల్లెల్లో సైతం ఇంటింటికీ రెండు మూడు వాహనాలు తయారయ్యి ఇందనం లోటు తో పాటు పర్యావరణం దెబ్బ తీస్తున్నాం అందుకే ఇప్పుడు రాబోవు భయంకరమైన విపత్తు ఎల్ నీనో ను చూడబోతున్నాం తర్వాత మనకు నిత్య అవసరాలైన విద్యుత్, నీరు, గాలి అన్నింటిపై ప్రభావం పడనుందని వీటిపై అవగాహన కల్పించేందుకే ఈ సైకిల్ సవారి చేసి దాదాపు రోజు ఇరవై కిలోమీటర్లు రానుపోను నలభై కిలోమీటర్లు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు.

# ఖమ్మం పట్టణంలో మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పివి విగ్రహం ఉన్న ప్రాంతంలో పైలాన్ నిర్మాణం నిలిపివేసినందుకు మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు.



**జనసముద్రం న్యూస్ మే 16 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

దేశ మాజీ ప్రధాని భారతరత్న శ్రీ పీవీ నరసింహారావు విగ్రహం ఉన్నటువంటి సెంటర్లో పైలాన్ నిర్మించాలని ప్రయత్నం జరుగుతుండడంతో పీవీ అభిమానులు బ్రాహ్మణ సంఘాలు తమ శాంతియుత నిరసనను తెలియజేశాయి. మాజీ ప్రధాని భారత అభివృద్ధి పరదాత భారతరత్న స్వర్గీయపివి గారి విగ్రహం ఉన్న ప్రాంతంలో మరొకరి సేవలకు గుర్తింపుగా పైలాన్ నిర్మాణం చేయడం బహు భా షా కోవిదుడు మాజీ ప్రధాని భారతరత్న గౌరవం తగ్గిస్తున్నట్లుగా పి వి అభిమానులు తమ అసంతృప్తిని తెలపడంతో వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల వెంటనే స్పందించి ఆ మహనీయుని విగ్రహ ప్రాంత0 లో పైలాన్ నిర్మాణం చేయవద్దని అధికారులను ఆదేశించడం పట్ల మంత్రి తుమ్మలకు పీవీ అభిమానులు బ్రాహ్మణ సంఘాలు ధన్యవాదాలు తెలియజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram